


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 275 • పేజీలు : 12 • గురువారం 27 జూన్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati



## ప్రశాంతమైన వాతావరణం రావాలి

### అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- సింపుల్ గవర్నమెంట్..ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానం
- అధికారులు ఫిజికల్..వర్చువల్ పని విధానాలకు సిద్ధపడాలి
- కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి
- కుప్పంలో రౌడీయిజం,హింస, గంజాయి, అక్రమాలు కనిపించకూడదు
- రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తేవేయండి
- రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నుండే శ్రీకారం
- ప్రణాళికలు సిద్ధం చేయండి...మార్పు కనిపించాలి

**కుప్పం,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** పేదరిక నిర్మూళనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం...పేదరికం లేని మండలం... పేదరికం లేని నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తాం అన్నారు. దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్న మెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధానని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్ కు...ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉంబోతుంది అని సిఎం మిగతా 7లో



## ఎమర్జెన్సీ ఓ చీకటి అధ్యాయం

- సభలో ప్రస్తావించిన స్పీకర్ ఓం బిర్లా
- విపక్షాల తీవ్ర అభ్యంతరం మధ్య సభలో మౌనం పాటింపు
- లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నిక..
- మూజువాణి ఓటుతో రెండోసారి బాధ్యతలు
- అభినందించిన విపక్షనేత రాహుల్‌గాంధీ
- స్పీకర్ ఓంబిర్లాకు ప్రధాని మోదీ అభినందన
- ఎన్నో కీలక నిర్ణయాల్లో మీ పాత్ర ఉందని ప్రశంసలు
- విపక్షాలను గుర్తించి వారికి ప్రాధాన్యం ఇవ్వాలన్న రాహుల్
- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్పీకర్‌గా ఓం బిర్లా కీలక పాత్ర
- సభను సరైన దిశలో నడపడంలో స్పీకర్‌ది కీలక పాత్ర



**న్యూఢిల్లీ,జూన్ 26 :** లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓంబిర్లా గెలుపొందారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజువాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరపున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు, మిగతా 7లో

## ప్రజ్వల్ రేవణ్ణకు చుక్కెదురు

### - బెయిల్ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు



**బెంగళూరు,జూన్ 26 :** లైంగిక దాడుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ, జేడీ(ఎస్) బహిష్కృత నేత ప్రజ్వల్ రేవణ్ణకు చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన బెయిల్ అభ్యర్థనను ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక ప్రజా ప్రాతినిధ్య కోర్టు బుధవారంనాడు తోసిపుచ్చింది. హోలెనరసిపుర మిగతా 7లో

## రోడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

### - అలా చేయలేనప్పుడు టోల్ వసూలు చేయరాదు
### - కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,జూన్ 26 :** టోల్ ఛార్జీల వసూలు గురించి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు మిగతా 7లో

## సిబిఐ అదుపులో కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జూన్ 26 :** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో మనీల్యాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి , ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా,ఇదే కేసులో కేజ్రీవాల్‌ను మిగతా 7లో

## తొందరపడి పార్టీ మారకండి

- ఇకముందు మనకంతా మంచే జరుగుతుంది..
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**హైదరాబాద్, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** 'తొందరపడకండి.. పార్టీ మారుతున్న నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలి' అని మిగతా 7లో



7లో

## విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయండి

### కేంద్రమంత్రి కుమారస్వామికి బిజెపి ఎంపిల వినతి

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం

### - కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటా
### - మంత్రి నారా లోకేశ్ భరోసా



**అమరావతి, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటానని ప్రజలకు మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో బుధవారం మిగతా 7లో

## నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెడదాం

- దేశం మెచ్చేలా పంచాయితీ వ్యవస్థను తీర్చిదిద్దుదాం
- పంచాయితీ ఉద్యోగులతో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** దేశం మెచ్చేలా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తానని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అ న్నారు. గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా మిగతా 7లో



## ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు

- వైసిపి కార్యాలయాల కూల్చివేత వ్యవహారం..
- ఈ వ్యవహారంపైన స్టేటస్ కో ఉత్తర్వులు జారీ
- కేసు విచారణ గురువారంకి వాయిదా వేసిన హైకోర్టు

**అమరావతి, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఏపీలో ప్రభుత్వం మారిన తరువాత కొత్త రాజకీయం మొదలైంది. సీఆర్డీఏ పరిధిలో వైసీపీ కార్యాలయం ఆక్ర మించి నిర్మాణం చేస్తున్నారంటూ అధి కారులు ఆ భవనం కూల్చేసారు. అదే విధంగా జిల్లాల్లోని వైసీపీ కార్యాలయాలు మిగతా 7లో

## జగన్‌కు రూల్స్ తెలియవా..



- ప్రతిపక్షనేత హోదా ఇస్తే రాదు..
- ప్రజలు తగిన మెజార్టీ ఇస్తేనే వస్తుంది..
- సలహాలు ఇచ్చేవారిని మార్చుకుంటే మంచిది..
- సభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు

7లో

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం..

- ఎపికి పొంచివున్న తుఫాన్ ముప్పు
- అల్పపీడనంగా మారడానికి అనుకూల వాతావరణం
- మూడు రోజుల పాటు ఎపిలో వర్షాలు పడే అవకాశం



**అమరావతి,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. ఇది క్రమంగా అల్పపీడనంగా మారడానికి అనుకూల వాతావరణం నెలకొంది. అల్పపీడనంగా మారిన అనంతరం 72 గంటల్లో ఏపీ వైపు కదులు తుందని వాతావరణ శాఖ అంచనా మిగతా 7లో

## మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్



- పిన్నెల్లి బెయిల్ పిటిషన్ తిరస్కరణ..
- వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు
- వివిధ కేసుల్లో అరెస్ట్ చేసి తరలింపు

**అమరావతి, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# కేసులు తేలేనా?

రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతున్నారని మేధావులు ఘోషించడమేకాదు, నివేదికలు కూడా అవే చెబుతున్నాయి.ఇది చాలా ప్రమాదకరమైన పరిణామం.చాప కింద నీరులాచట్టసభల్లోకి నేరస్తులుతామర తంపరల్లాగా చేరిపోతున్నారనే అంశం దేశానికి మంచిది కాదు.నివేదికల ప్రకారం ప్రస్తుతం దేశంలో 4వేలకు పైగా క్రిమినల్ కేసులు తాజా,మాజీ ఎంపీలు,ఎమ్మెల్యేలపై ఉన్నాయని సమాచారం. సుప్రీంకోర్టు మొదలు వివిధ హైకోర్టుల నుంచి అందిన నివేదికలు ఈ అంశాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.ఇందులోసిట్టింగ్ ప్రజాప్రతినిధులపై సగానికి పైనే కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.వీటిపై సత్వరమే విచారణ జరిపి శిక్షించాలని కొందరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు వేస్తూ ఉద్యమబాట పడుతున్నారు.ఈ కేసులపై విచారణ వేగవంతం చెయ్యాలని సుప్రీంకోర్టు ఇప్పటికే సూచించింది.నేరచరితులైన నేతలను విచారించడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చెయ్యాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా జారీ చేసింది.తీవ్రనేరాలకు సంబంధించి యావజ్జీవిత ఖైదుకు శిక్షార్హమైన కేసులు 413 ఉంటే, అందులో 174మంది సిట్టింగ్ ప్రజాప్రతినిధులు ఉండడం ఆశ్చర్యకరం. ఉత్తరప్రదేశ్,బీహార్, కర్ణాటక,మహారాష్ట్రలో తీవ్ర నేరచరిత కలిగిన నేతలు ఎక్కువగా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి.చాలా కేసుల్లో తీవ్రమైన నేరాలకు పాల్పడినవారిపై ఇంతవరకూ ఛార్జిషీటు కూడా దాఖలు కాలేదనే సమాచారం.ఉత్తరప్రదేశ్ కు చెందిన 446, కేరళకు చెందిన 310 కేసుల్లో ఎంపీలు /ఎమ్మెల్యేలు ఉన్నట్లుగత నివేదికలు చెప్పాయి. తెలుగురాష్ట్రాల్లో తాజా,మాజీ ప్రజాప్రతినిధులపై263 కేసులు ఉన్నాయ ని అంటున్నారు.ప్రజాప్రతినిధులుగా ఉన్న నేరస్తులకు శిక్ష పడాలని హక్కుల ఉద్యమనేత అశ్వినీకుమార్ ఉపాధ్యాయఆ మధ్య ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.ఈ కేసులో సుప్రీంకోర్టుకు సహాయం చెయ్యడానికి అమికస్ క్యూరీగా సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా నియమితులయ్యారు కూడా. పెండింగ్ కేసులకు సంబంధించిన అఫిడవిట్ ను హన్సారియా సుప్రీంకోర్టులో సమర్పించడం కూడా జరిగింది. ఈ గణాంకాలను చూస్తే భయం వేస్తోంది.ప్రజల తరపున నిలిచి,సమస్యలు పరిష్కరించి,సంక్షేమం చేపట్టి,విచక్షణాయుతంగా సమాజాన్ని,రాష్ట్రాలను,దేశాన్ని ప్రగతివైపు నడిపించాల్సినప్రజారథ సారథులు ప్రజాప్రతినిధులు.వారే నేరస్తులుగా ఉంటే, నేరచరితులే చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తే, రాజ్యాంగస్ఫూర్తి,ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజికనైతికత ఏమైపోవాలని బాధ్యతగల పౌరులు గగ్గోలు పెడుతూనే ఉన్నారు. ఒకప్పుడు ఎక్కువమందిసత్ శీలురు చట్టసభల్లో ఉండేవారు. చిన్న ఆరోపణ వచ్చినా, చిన్న మరక అంటినా వెంటనే పదవికి రాజీనామా చేసి,తమ నైతికతను చాటుకొని స్ఫూర్తిగా నిలిచిన నేతలు మొన్నమొన్నటి వరకూ ఉన్నారు.క్రమేపీ నైతికత కలిగినవారు రాజకీయాల్లోకి రావడం తగ్గిపోయింది.నేరచరితులై వచ్చినవారు,వచ్చిన తర్వాత నేరస్తులుగా మారిపోతున్నవారు పెరిగిపోతున్న దశలో రాజకీయ సమాజం ఉండడం చాలా బాధాకరం.చట్టాలు చెయ్యవలసినవారే చట్టవ్యతిరేక కార్యాలు చేపడితే, రాజకీయాలుఎటు పోతున్నాయని ప్రశ్నించుకోవాలి,ఆవేదన చెందాలి.అదే సమయంలో ఇక్కడ ఒక అంశాన్ని గుర్తుపెట్టుకోవాలి.రాజకీయ కక్షల్లో భాగంగా నిందలు వెయ్యడం వేరు,నిందలు మొయ్యడంవేరు,నిజంగా నేరస్తులై ఉండడం వేరు.ముందు నేరం రుజువవ్వాలి. రుజువై,శిక్ష పడే పరిస్థితి రావాలి.నిష్పక్షపాతం,న్యాయం,ధర్మం విచారణా తీరులో అమలవ్వాలి.నేరస్తుడుగా రుజువైన వ్యక్తిని ఎన్నికలకు అనర్హుడిగా ప్రకటించాలి.నేరస్వభావుడికి,నేరచరితుడికి ఓటు వెయ్యకుండా ప్రజలుతమ పాత్రను పదునుగా పోషించాలి.ఎలక్షన్ కమీషన్,న్యాయవ్యవస్థలు,రాజ్యాంగశక్తులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ వృత్తిధర్మాన్ని పాటించగలిగే పటిష్ఠమైన పరిస్థితులు నెలకొని ఉండాలి.ఇవన్నీ కాస్త ఆలోచన ఉన్న పౌరులను తొలుస్తున్న ప్రశ్నలు. తప్పు ఎక్కడ ఉందని ప్రశ్నించుకుంటే,అడగడుగునా కనిపిస్తోంది.ఈ ప్రక్షాళన ఆచరణలో సాధ్యమా? అన్నది పెద్ద ప్రశ్న.ప్రతి తప్పుకు-ఇంకొక తప్పుతో ముడిపడి ఉన్న వ్యవస్థలో మనం ఉన్నాం.పండిట్ జవహర్ లాల్ నెహ్రూ,లాల్ బహుదూర్ శాస్త్రి, మొరార్జీదేశాయ్,పటేల్, ప్రకాశంపంతులు వంటి నేతల చరిత చరిత్ర పుటల్లోకి వెళ్ళిపోయింది. ఇప్పటికీ సత్ శీలురైన ప్రజాప్రతినిధులు లేకపోలేదు.కాకపోతే,ఆ సంఖ్య తగ్గిపోతూ ఉండడమే ఆవేదన రగిల్చే అంశం.పెండింగ్ కేసులు సత్వరం పరిష్కారం కాకపోవడానికి సిబ్బంది కొరత ఒక కారణం.రాజకీయ వత్తిళ్లు,ప్రభావం ప్రధానమైన కారణాలుగా భావించవచ్చు.చట్టాల్లో ఉండేకొన్ని లోపాలు లేదా తమకు అనుకూలంగా ఉండేకొన్ని అంశాలు కూడా నిజమైన నేరస్తులను శిక్ష పడకుండా రక్షిస్తూ ఉన్నాయనే వాదనలు కూడా ఉన్నాయి.నేరస్వభావిని అధికారపు అందలం ఎక్కకుండా ఆపటం ప్రజల చేతుల్లోనే ఉంది,అది ఓటుకున్న శక్తి.నేరస్తుడ్ని ఎన్నికల నుంచి బహిష్కరించడం రాజ్యాంగ శక్తుల్లో ఉంది.ఇవన్నీ కచ్చితంగా జరిగితే,జరగనిస్తే మంచివాళ్లు రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుంది.కోట్లాది రూపాయల డబ్బుమయంగా మారినఎన్నికల ప్రక్రియ మారకపోతే నేరచరితుల సంఖ్య ఇంకా పెరగడం తప్ప,తరగడం జరిగేపని కాదు. టిఎన్ శేషన్ వంటి అధికారులు పుట్టుకురావాలని మొన్నామధ్య సుప్రీం న్యాయమూర్తులు కూడా వ్యాఖ్యానించారు.కెజె రావు వంటి వారు కలిసి 'ఎలక్షన్ వాచ్' ద్వారా అక్రమాలను వెలికితీయడానికి కొంత ప్రయత్నం చేశారు. ఇటువంటి ప్రయత్నాలు ఎంతోకొంత సహకరించినా,మూల వ్యవస్థలలో మార్పులు రాకాపోతే ఆశించిన న్యాయం జరుగదు.ప్రస్తుత సామాజిక దృశ్యంలో,నైతికత అనే మాటఒక ఆచరణ సాధ్యంకాని అంశంగానే మిగిలివుంది.అసమర్థుడి మొదటి లక్షణంగానే నిలిచివుంది.మనిషి ఆశాజీవి కదా,ఏదో రోజు పెనుమార్పు,సరికొత్త చైతన్యం వస్తాయని ఆశిద్దాం.నిన్న జరిగిన ఎన్నికల్లో ఎంపికైన ప్రజాప్రతినిధుల్లో చాలామందిపై కేసులు వున్నాయని తాజా నివేదికలు మరోమారు రుజువుచేశాయి.ఈ కేసులు ఎన్నడు తేలేనో!

# శ్రమైకజీవి,ప్రతిభాశాలి

# చెరకూరి రామోజీరావు



ఈ నెల 27న తాడిగడప వద్ద రామోజీరావు సంస్మరణ సభ నిర్వహించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. వారి గురించి కొన్ని విషయాలు ముచ్చటించుకుందాము. ఈనాడు సంస్థలో 12 ఏళ్ళు పనిచేసిన డా.. గోవిందరాజు చక్రధర్ రామోజీ గ్రూపులోని సంస్థలకు ఆర్థికదన్ను ఇచ్చింది మార్గదర్శి చిట్ఫండ్స్. అయినా ఈ గ్రూప్ ప్రధాన కార్యక్రమాలన్నీ సమాచార, వినోద రంగాల చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో మొదలుకొని ఫిల్మ్ సిటీ, ఫిల్మ్ ప్రొడక్షన్ డిజిటల్ టి.వి., డిజిటల్ ప్లాట్ఫామ్ల దాకా వేళ్ళూనుకుని తామరతంపరగా విస్తరించింది. ఆ గ్రూప్ సంస్థల వేళ్ళు మీకు తెలుయకుండానే, మీ ప్రమేయం లేకుండానే మీ జీవితాల చుట్టూ గట్టిగా పెనవేసుకుపోయి వున్నాయి. ఈ ప్రభావపు ఛాయలు పడనివారు, తప్పించుకోని వారంటూ ఎవరూ వుండరు" అని వ్యాఖ్యానించారు. "రామోజీరావు ఉన్నది ఉన్నట్టు" అనే పుస్తకంలో రామోజీరావు గారి జీవిత సమాచారం తెలుసుకొందాము.రామోజీరావు 1936 నవంబరు 16న జన్మించారు. తల్లి వెంకట సుబ్బమ్మ, తండ్రి వెంకట సుబ్బారావు. వీరిది వ్యవసాయ కుటుంబం. అందువల్లనే బాల్యం నుంచి రామోజీరావు వ్యవసాయం పట్ల, వ్వసాయ సమస్యల పట్ల అవగాహన ఎక్కువగా వుండేది. వాటి పరిష్కారం కోసం 1969లోనే "అన్నదాత" పేరుతో వ్యవసాయ మాసపత్రికను ప్రారంభించారు. వ్యవసాయం కోసం తెలుగులో వెలువడిన మొట్టమొదటి పత్రిక అన్నదాత. 1974 నాటికి పత్రికారంగంలో నిలదొక్కుకొని "ఈనాడు" దినపత్రికను ప్రారంభించారు. అది దినదినాభివృద్ధి చెంది, తెలుగువారికి ఆరాధ్య పత్రికగా రూపుదిద్దుకుంది.ఆ పత్రిక ప్రారంభించి రామోజీరావు దాని అభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమించేవారని వారి అనుయాయులు వివరి స్తుంటారు.



"ఈనాడు" వారు నిర్మించిన మొదటి సంస్థ కాదు. అ మతకు ముందు వారు ప్రారంభించిన సంస్థలు లాభాలు అంది స్తున్న తరుణంలో ప్రజల కోసం, ప్రజలకు సకాలంలో సమా చారం అందించటం కోసం 'చేతులు కాల్చుకునే' పత్రికా రం గంలోకి రామోజీరావు అడుగు పెట్టారు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత 'ఢిల్లీ యాడ్స్' అనే సంస్థలో ఆర్టిస్టుగా కొంతకాలం పని చేశారు. 1962లో మార్గదర్శి చిట్ఫండ్స్ ప్రారంభించారు. ఎందరికో అది జీవనోపాధి కల్పించడంతో పాటు, ఎందరి జీవితాలలోనో వెలుగులు నింపింది. 'మార్గదర్శి చిట్ఫండ్స్'. వీరి పెద్ద కుమారుడు ఉషాకిరణ్. ఆ గుర్తుగా 1965లో కిరణ్ యాడ్స్ ప్రారంభించారు. 1969లో అన్నదాత మాసపత్రిక ప్రారంభించారు. 1970లో 'ఇమేజెస్ అవుట్డోర్ ఎడ్వర్టైజింగ్ ఏజెన్సీ' ప్రారంభించారు. 1972-73లో విశాఖపట్నంలో 'డాల్ఫిన్ హోటల్' ప్రారంభించారు. 1980 నాటికి దాన్ని 'ఫైవ్ స్టార్' హోటల్గా మార్చారు. 1980లో ప్రియా ఫుడ్స్ నెలకొల్పారు. 1983కి వారి అడుగులు కొత్త మార్గానికి నడిచాయి. "ఉషా కిరణ్ మూవీస్" ప్రారంభించారు. 1983 లోనే "మయూరి ఫిల్మ్ డిస్ట్రిబ్యూట్" సంస్థను కూడా నెలకొల్పారు. 1995లో "ఈ టి.వి."ని ప్రారంభించారు. తెలుగుతో పాటు గుజరాత్, ఒరిస్సా, యు.పి., రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ప్రాంతీయ ఛానళ్ళు నెలకొల్పారు. 2003లో ఈ టి.వి.-2 ను ప్రారంభించారు. 2019లో 'ఈ టి.వి. భారత్ మొబైల్ న్యూస్ యాప్'ను ప్రారంభించారు. 2019లోనే 'ఈ టివి ఎన్ మొబైల్ యాప్'ను ప్రారంభించారు.భారతదేశంలోని 29 రాష్ట్రాల్లోని 13 భాషల్లో ఈ టివి భారత్ మొబైల్ ద్వారా న్యూస్ అందించటం ప్రారంభించారు. 1986లో ఆంధ్రవిశ్వవిద్యాలయం వీరికి గౌరవ డాక్టరేట్ అందించింది. 1989లో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం కూడా గౌరవ డాక్టరేట్ అందించినా, తన పేరు ముందు 'డాక్టర్' అనే అక్షరాలు చేర్చుకునేవారు కాదు రామోజీరావు. వ్యవసాయరంగం అభివృద్ధికి వారు చేసిన శ్రమకు ఫలితంగా 1992లో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి పురస్కారం లభించింది. పాత్రికేయరంగం అభివృద్ధి కోసం వారు జరిపిన కృషికి గుర్తింపుగా కెప్టెన్ దుర్గాప్రసాద్ పురస్కారం లభించింది. 2001లో 'యుధ్వార్' పురస్కారం, బి.డి. గోయెంకా పురస్కారం మొదలైనవి అందుకున్నారు. 2016లో 'పద్మభూషణ్' పురస్కారం కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్నారు. 1987లో 'ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా' అధ్యక్షులుగా నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీకి ఆయువుపట్టుగా నిలిచి, 1984లో యన్.టి.ఆర్. ప్రభుత్వానికి అండగా నిలిచి, వారిని మళ్ళీ గద్దె నెక్కించటానికి అహర్నిశలూ శ్రమించారు. ఈలా ఎన్నో ..... ఎన్నెన్నో మహత్కార్యాలకు మార్గదర్శకంగా నిలిచిన రామోజీరావు ఈ నెల 7వ తేదీన స్వర్గస్థులయ్యారు.

దాసరి ఆళ్వారస్వామి

# ప్రభుత్వ సత్వర చర్యలు-దీర్ఘకాలిక నిబద్ధత

పోటీపరీక్షల నిష్పాక్షికతపై దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఆందోళనకు ప్రతిస్పందించిన మనప్రభుత్వంసమస్యల పరిష్కారానికి సత్వర నిర్ణయాత్మకచర్యలు చేపట్టింది. ఇటీవల 'నీట్-పిజి' పరీక్షవాయిదా, ఆరునగరాల్లో 'నీట్-యుజి' పరీక్ష పునర్నిర్వహణ నేపథ్యంలో పేపర్ లీక్ ఆరోపణలు సహా 'యుజిసి-నెట్' పేపర్లీక్ వంటి సంఘటనలు వెలుగు చూశాయి. ఇలాంటి ఉదంతాలతో కీలకపరీక్షలనిర్వహణలో నిష్పాక్షికత,విశ్వసనీయతపైదేశమంతటా విద్యార్థులలోఅంతులేని సందేహాలుతలెత్తాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం చురుగ్గా చర్యలు చేపట్టింది. ఈ మేరకు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్టిఎ) నిర్వాహణ బాధ్యతల్లో ఉన్నవారిని మార్చడంతోపాటు నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసింది. తద్వారా పరీక్షల ప్రక్రియలో నిష్పాక్షికతకు భరోసా ఇవ్వడమే కాకుండా అభ్యర్థులలో నమ్మకం పునరుద్ధరించే దిశగా తన నిబద్ధతను చాటుకుంది. తక్షణ సవాళ్ల పరిష్కారమే కాకుండా విద్యార్థులలో విశ్వాస పునరుద్ధరణ సహా పారదర్శకతకు భరోసా ఇవ్వడాన్ని ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, ఔచిత్యం, నిష్పాక్షికతలకు భరోసా ఇస్తూ విద్యామంత్రిత్వశాఖ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీనిఏర్పాటుచేసింది. పరీక్షప్రక్రియలసంస్కరణ, సమాచార భద్రత పెంపు విధివిధానాలను మెరుగుపరిచేదిశగా రెండు నెలల్లోగా ఆచరణాత్మక సిఫారసులు సమర్పించడం ఈ కమిటీ ఏర్పాటు లక్ష్యం. అంతేకాకుండా సంభావ్య భవిష్యత్ ఉల్లంఘనల నివారణ ధ్యేయంగా'ఎన్టిఎ'పునర్వ్యవస్థీకరణపైనా కమిటీ సిఫారసులు చేస్తుంది. మరోవైపు సమస్యల పరిష్కారంలో 'సిబిఐ'ని భాగం చేయడం కూడా లోతైన, నిష్పక్షపాత విచారణపై ప్రభుత్వ నిబద్ధతనుచాటుతోంది. తద్వారా బాధ్యుల గుర్తింపుతోపాటు ఇటువంటిఉల్లంఘనలకు దారితీసే వ్యవస్థాగతదౌర్బల్యాలు కూడా వెలుగులోకి వస్తాయి. ఈ చర్యలకు అదనంగాఅక్రమ పద్ధతులనివారణ, తప్పుచేసేవారికి అడ్డుకట్ట వేయడం కోసం "పబ్లిక్ఎగ్జామినేషన్ యాక్ట్"ను కూడా ప్రభుత్వం తీసుకొచ్చింది. పరీక్షల సమగ్రతను దెబ్బతీసే నేరగాళ్లకు రూ.కోటి వరకూ జరిమానాతోపాటు 10 సంవత్సరాల కారాగార వాసం విధింపు వంటి కఠిన శిక్షల విధింపునకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది. పబ్లిక్పరీక్షలపవిత్రత పరిరక్షణసహా, కఠిన శిక్షల గురించి బలమైన హెచ్చరికలు పంపడంలో ఇటువంటి పటిష్ట చర్యలు ఎంతయినా అవసరం. పటిష్ట, తక్షణ చర్యల అవసరంతోపాటు పరీక్షల నిర్వహణ వ్యవస్థలో దీర్ఘకాలిక భద్రత-సమగ్రతలకు భరోసా ఇచ్చేలా తదుపరి చర్యలు చేపట్టడం ఎంతో కీలకం. ఈ మేరకు ఆన్లైన్పరీక్షలకోసం అత్యాధునిక సంకేత నిక్షిప్త సందేశ సాంకేతికత (ఎన్క్రిప్షన్ టెక్నిక్), బహుళ-అంచెల ప్రామాణీకరణ వంటి విధానాలతో అనధికార సౌలభ్యాన్ని సమర్థంగా అరికట్టవచ్చు. ఈ మేరకు పరీక్ష పత్రాలరూపకల్పన నుంచి మూల్యాంకనందాకా నిరంతర అనుసరణ, భద్రతల కోసం 'బ్లాక్చెయిన్'సాంకేతిక తను వినియోగించుకోవచ్చు, తద్వారా ఎలాంటి అవకతవకలున్నా తక్షణం గుర్తించగలిగే సౌలభ్యం ఉంటుంది. ఇక సంప్రదాయ పరీక్షల నిర్వహణకు ప్రతి దశలోనూ కఠిన భద్రత చర్యలు చేపట్టడం అత్యావశ్యకం. ఈ మేరకు అవకతవకలను పట్టి ఇచ్చే రీతిలో పరీక్షల సరంజామా ప్యాకింగ్, సురక్షిత రవాణా, వాటి స్వీకరణ-భద్రపరిచే ప్రతి ప్రదేశంలో సునిశిత తనిఖీ వంటి చర్యలు తీసుకోవాలి. ఇందులో భాగంగా రవాణాపై ప్రత్యక్ష 'జిపిఎస్' ట్రాకింగ్, డిజిటల్ వాటర్ మార్క్ వంటి జాగ్రత్తలతో లీకేజి ముప్పును గణనీయంగా తగ్గించే వీలుటుంది. అలాగే పరీక్షల పర్యవేక్షణలో కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత క్రమబద్ధీకరణ విధానంతో మోసాల నివారణకు అవకాశం మెరుగ్గా ఉంటుంది. అంతేకాకుండా అసలైన అభ్యర్థుల ఆనవాలు, నకిలీలకు అడ్డుకట్టలో భాగంగా 'బయోమెట్రిక్ తనిఖీ' చక్కగా ఉపయోగపడుతుంది. తద్వారా పరీక్షల ప్రక్రియకు మరో అంచె భద్రత సమకూరుతుంది. వీటికితోడు స్వతంత్రసంస్థలతో తరచూ లోతైన తనిఖీ చేపట్టడం కూడా పరీక్షల ప్రక్రియలోదౌర్బల్యాలను గుర్తించడంలోతోడ్పడుతుంది. అలాగే భద్రత విధివిధానాల పటిష్ట అమలు నిర్ధారణ, తేడాపాడాల గుర్తింపులో పారదర్శక,క్రమబద్ధ సమీక్షలు ఉపయోగకరం. డిజిటల్ తాళం వైఫల్యం వల్ల పరీక్షబుక్లెట్బాక్సులనుమానవ ప్రమేయంతో తెరవడం, తద్వారా ప్రశ్నపత్రాలపంపిణీలోజాప్యం వంటి భవిష్యత్ వైఫల్యాలనివారణకు చర్యలు చేపట్టడం తప్పనిసరి. తదనుగుణంగా ఎలాంటి దౌర్బల్యాలకు అవకాశం లేనిరీతిలో పటిష్ట నిర్వహణషెడ్యూల్, బ్యాకప్ విధివిధనాలను అమలుచేయాలి. పరీక్షలకుముందుడిజిటల్తాళం సంపూర్ణ స్థాయిలో పనిచేస్తున్నదని నిర్ధారించుకోవడానికి నిర్వహణ సంబంధిత క్రమబద్ధ తనిఖీ కూడా అవశ్యం. మరోవైపు మానవ ప్రమేయంతో చేయాల్సి వచ్చే పనులు సురక్షితంగా సాగేలా సిబ్బందికి ప్రత్యక్షపర్యవేక్షణలోఅత్యవసరవిధానాలపై శిక్షణ ఇవ్వాలి. అంతరాయాలతగ్గింపు, పరీక్షల నిష్పాక్షికతకు భరోసా ఇవ్వడంలో ఇటువంటి చర్యలు ఎంతగానో తోడ్పడతాయి. నిష్పాక్షికత, పారదర్శకత వంటి విలువలను నొక్కిచెబుతూ సమగ్రత కార్యశాలలు నిర్వహించాలి. దీంతోపాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలను భాగస్వాములన చేస్తూ క్రమబద్ధ చర్చలు, సంప్రదింపులు సాగాలి. ఇలాంటి క్రియాశీల చర్యలు పరీక్షల నిష్పాక్షికతను గణనీయంగా పెంచుతాయి. భాగస్వాములందరూ ఈ సంప్రదింపులలో పాల్గొనేలా చేయడం ద్వారా సామాజిక అప్రమత్తత కూడా ఇనుమడిస్తుంది. తద్వారా"సమాధానాల పత్రాల" అనధికారికలీకేజీ నుంచి రక్షణలభిస్తుంది. ఇటువంటి కార్యకలాపాలు తక్షణ ఆందోళనలనుపరిష్కరించడంతోపాటు పరీక్షప్రక్రియ దీర్ఘకాలిక మెరుగుదలకుబాటలు పరుస్తాయి.జాతీయ పరీక్షల సంస్థ (ఎన్టిఎ) ఏటా నిర్వహించే వివిధపరీక్షలకు దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా విద్యార్థులనమోదుచేసుకుంటారు. కాగా, 2023లో అంతకుమించి 1.23 కోట్ల మంది అభ్యర్థులనమోదయ్యారు. ఆ మేరకు పరీక్షల నిర్వహణ సంస్థల పరంగా 'ఎన్టిఎ' ప్రపంచంలోనే అగ్రగామి సంస్థగా నిలుస్తోంది. భారతయువత ఆకాంక్షలను నెరవేర్చడంలో పరీక్షలకుగల పాత్రను ఈగణనీయ భాగస్వామ్యంనొక్కిచెబుతుంది.అంతర్జాతీయ ప్రసిద్ధి పొందిన భారత విద్యా వ్యవస్థతోపాటు ఈ గణాంకాలను బట్టి దీర్ఘకాలికసమగ్రత-విశ్వసనీయతలక్ష్యంగా ప్రభుత్వం ప్రశంసనీయ, విస్తృతక్రియాశీల చర్యలుచేపడుతున్నదని అర్థం చేసుకోవచ్చు. ఈచర్యలుతక్షణసవాళ్లనుపరిష్కరించడంతోపాటు లక్షలాది విద్యార్థులకలలు-ఆకాంక్షల పరిరక్షణకు బలమైన పునాదివేస్తాయి. విద్యావ్యవస్థపైవిశ్వాసం బలోపేతంకావడమేగాక భవిష్యత్తరాలకున్యాయం,పారదర్శకత దిశగా ఈవిధానం తోడ్పడుతుంది. ఈ అంశాల ప్రాతిపదికగా చూస్తే- పారదర్శకత, సామర్థ్యాలకు భరోసా ఇచ్చే ఆవిష్కరణాత్మక వ్యూహాలతో భారతీయపోటీపరీక్షలభవిష్యత్తు ముడిపడి ఉందని స్పష్టమవుతోంది. డిజిటల్సాం కేతికతలువిద్యకు ఒక రూపమిస్తున్న నేపథ్యంలో పటిష్టడిజిటల్భద్రతచర్యలు చేపట్టడం ఎంతో కీలకంగా మారింది. ఆన్లైన్పరీక్షలకుగల సైబర్ముప్పు, అనధికారికసౌలభ్యం వంటివాటి నిరోధంలో అత్యాధునిక'ఎన్క్రిప్షన్' విధివిధానాలు, కఠినప్రామాణీకరణపద్ధతులఅమలు వంటి చర్యలు బలమైనరక్షణ కుడ్యం కాగలవు. ఈక్రియాశీల విధానం మూల్యాంకన సమగ్రతనుకాపాడటమేగాక భాగస్వాములందరి మధ్య విశ్వాసాన్ని మరింతగా ప్రోదిచేస్తుంది. అలాగే 'డేటా అనలిటిక్స్', 'ప్రిడిక్టివ్మోడలింగ్'లోప్రగతిని స్వీకరించడం ద్వారా పరీక్షసంబంధిత సదుపాయాలు, వనరులకేటాయింపును మరింత గరిష్టీకరించే వీలు కలుగుతుంది. తద్వారా నిర్వహ ణాత్మక సమస్యలు తగ్గి, పాలన వ్యవహారాలు సజావుగా సాగు తాయి. సాంకేతికప్రగతి, విద్యా రంగప్రాథమ్యాల సమ్మేళనంతో భారతీయ పోటీ పరీక్షల ప్రక్రియలు క్రమబద్ధీకరించబ డంతోపాటు మరింత విశ్వసనీయతకు దారి తీయగలవు. ఇటు వంటి ప్రగతి దాయక వ్యూహాలతో నిష్పాక్షికత, పారద ర్శకత,శ్రేష్ఠతలపై విద్యారంగం తన నిబద్ధత నుచాటుకోగలదు. అంతిమంగా విద్యార్థుల ఆకాంక్షలకు, దేశవిద్యావ్య వస్థసమగ్రతకుఎంతో ప్రయోజనంసమకూరు తుంది.



ప్రొఫెసర్ హిమాంశు రాయ్, డైరెక్టర్, ఐఐఎం-ఇండోర్

# చింతించడం సమస్యకు పరిష్కారం కాదు

భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలుపరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావా లి. కానీ ఈ క్షణం మ నది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుం ది. గంటలు గడచిపోతే రోజులు గతాలవు తాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పు డంటే... అందుకు బొత్తి గా మనకు సమయం లేనప్పుడే!



## ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

- ప్రభుత్వ ఆకాంక్షలు, ప్రజల ఆశయాలకు అనుగుణంగా విధుల నిర్వహణ
- ప్రతిష్టాత్మక జిల్లాకు కలెక్టర్‌గా రావడం ఎంతో ఆనందంగా ఉంది
- ఎన్‌టీఆర్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. గుమ్మళ్ల సృజన








బుధవారం ఉదయం కలెక్టరేట్‌లో నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. గుమ్మళ్ల సృజనకు వేద పండితులు ఆశీర్వచనం అందించిన అనంతరం కలెక్టర్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందిస్తున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామరావు



**విజయవాడ,జూన్ 26(ఆంధ్రపత్రిక):** ప్రతిష్టాత్మక ఎన్‌టీఆర్ జిల్లాకు కలెక్టర్‌గా రావడం చాలా ఆనందంగా ఉందని.. ఈ అవకాశం ఇచ్చిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తు న్నానని.. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా నూతన కలెక్టర్ డా. గుమ్మళ్ల సృజన అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో డా. గుమ్మళ్ల సృజన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్న అనంతరం కలెక్టర్‌కు కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల అధికారులు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ 2015-16లో విజయవాడలో సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించానని.. మళ్లీ ఇక్కడే కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడంతో చాలా ఆనందంగా ఉందన్నారు. నిర్దేశించిన ప్రణాళికల మేరకు అందరి సహాయసహకారాలతో రాష్ట్రం, జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ లక్ష్యాల సాధనకు కృషిచే యనున్నట్లు పేర్కొ న్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల ముప్పు ఉంటుందని.. డయేరియాతో పాటు మలేరియా, డెంగీ వంటి వ్యాధులు కూడా ప్రబలే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉంటామని.. క్షేత్రస్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటికి ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి, శుభ్రమైన నీటిని ప్రజలకు అందిస్తామన్నారు. ఒకవేళ ఎవరైనా వ్యాధుల బారినపడితే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామన్నారు. సమీకృత ప్రణాళిక ప్రకారం ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించేందుకు కృషిచేయను న్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు. కలెక్టరేట్ సెక్షన్లను పరిశీలించిన కలెక్టర్: కొత్తగా బాధ్యతలు తీసుకున్న అనంతరం కలెక్టర్ సృజన.. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. అడ్మిని స్ట్రేషన్, ల్యాండ్, కోఆర్డినేషన్, మెజిస్టీరియల్, లీగల్ సెల్, ఎన్నికల విభాగం తదితర సెక్షన్ల కార్యకలాపాలను పరిశీలించారు. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధిపతులు.. జిల్లాస్థాయి అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసు కుంటూ పని చేసి జిల్లా కు మం చి పేరు తీసుకొచ్చేందుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. పౌర సరఫరాల డీఎం జి.వెంక టేశ్వర్లు, డ్వామా పీడీ జె.సునీత, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీఐపీ ఆర్‌వోయు. సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీమోహనరావు, అడిషనల్ పీఆర్వో కె.రవి, ఏవీ సూపర్వైజర్ వీవీ ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీసీవో ఎస్.శ్రీనివాసరెడ్డి, యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డా. జె.సుమన్, విజయవాడ నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామరావుతో పాటు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, వివిధ ఉద్యోగ సంఘాల నేతలు తదితరులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## మత్తు నుండి వాస్తవంలోకి పయనించాలి




**నూజివీడు,జూన్ 26(ఆంధ్రపత్రిక):** మత్తు .... భలే గమ్మత్తు... అనుకుని మత్తులో మునిగి తేలుతుంటే... ఆ జీవితం వాస్తవాలను మరచి... ఊహాజనితమైన ప్రపంచంలో విహరిస్తుందని డిఎస్పి లక్ష్మయ్య హెచ్చరించారు. మత్తు అనేక రూపాలలో ఉంటుందని... ఆ మత్తును విడనాడి వాస్తవాలను తెలుసుకొని, సమాజంలో గౌరవప్రదంగా జీవించడమే నిజమైన ప్రపంచంగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యా నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం నూజివీడు పట్టణంలోని ట్రిపుల్ ఐటీ కళాశాల ఆవరణములో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పీ లక్ష్మయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు మన కంటికి కనిపించే డ్రగ్స్ అన్నారు. కంటికి కనిపించని మత్తు మన చుట్టూ ఆవహించి ఉంటుందన్నారు. ఏ రకమైన మత్తులోకి దిగజారకుండా, వివేకంతో వాస్తవాలను గ్రహించి ముందడుగు వేయడమే విద్యార్థుల ప్రాథమిక లక్షణంగా గుర్తించాలన్నారు. అంతా నాకే తెలుసు, ఇదంతా నాదే అనే స్వార్థంతో కూడిన మత్తు మహా ప్రమాదకరమని, ఇలాంటి మత్తు జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుందని సోదాహరణంగా వివరించారు. మన చుట్టూ ఉన్న ప్రపంచంలో అనేక రకాల మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల ప్రభావం ఉంటుందని, వాటి జోలికి ఎవ్వరూ పోకుండా క్రమశిక్షణతో బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారి వివరాలను, మత్తు పదార్థాలను క్రయ విక్రయాలు కొనసాగించే వారి సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు అందించవలసిన బాధ్యత విద్యార్థులదేనన్నారు. రేపటి సమాజాన్ని నిర్మించవలసిన విద్యార్థులు ఎంతో బాధ్యతతో ముందడుగు వేయాలన్నారు. సిగరెట్, గంజాయి, మద్యం, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, ఇలా అనేక రూపాలలో అందరి జీవితాలను నాశనం చేసేందుకు రాకాసి మూకగా మూకుమ్మడి దాడి చేస్తాయని హెచ్చరించారు. ఇలాంటి దాడుల ప్రభావానికి గురికాకుండా, వివేకంతో విజ్ఞానాన్ని ఆర్జిస్తూ విద్యార్థి ముందడుగు వేయాలన్నారు. భావి భారత పౌరులుగా మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు రూరల్ సీఐ లు ఎం వివిఎస్ మూర్తి, రామకృష్ణ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కీర్తి వర్ధన్ సింగ్ నుండి

## అవార్డు అందుకున్న శ్రీ శివ హర్ష



**విజయవాడ,జూన్ 26(ఆంధ్రపత్రిక):** ఉత్తమ పాస్పోర్ట్ ఆఫీస్ అవార్డు ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయం విజయవాడ 2023-24 సంవత్సరంలో పౌరులకు ఉత్తమమైన సేవా ప్రమాణాలను అందించినందుకు దాని విభాగంలో ఉత్తమ కార్యాలయంగా అవార్డు పొందింది. విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కీర్తి వర్ధన్ సింగ్ నుండి ప్రాంతీయ పాస్పోర్ట్ అధికారి (ఆర్ పి ఓ) శ్రీ శివ హర్ష అవార్డు అందుకున్నారు. 3,70,123 పాస్పోర్ట్ సంబంధిత సేవలను అందించడంలో సహకరించినందుకు డిపార్టమెంట్ ఆఫ్ పోస్ట్, ఆంధ్రప్రదేశ్ పోలీస్, టి సి ఎస్ మరియు టీమ్ ఆర్ పి ఓ సహా అన్ని వాటాదారుల సహకారానికి పాస్పోర్ట్ అధికారి ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ మరియు తిరుపతిలో 2 పాస్పోర్ట్ సేవా కేంద్రాలు (సి ఎస్ కే) మరియు 13 పోస్టాఫీసు పాస్పోర్ట్ సేవా కేంద్రాలు (పి ఓ పి ఎస్ కే) దీని అధికార పరిధిలోకి వస్తాయి. పాస్పోర్ట్ సేవా దివస్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎం ఈ ఎ) 12వ పాస్పోర్ట్ సేవా దివస్ని 24 జూన్ 1967న పాస్పోర్ట్‌ల చట్టం అమలుకు గుర్తుగా 24 జూన్ 2024న జ్ఞాపకం చేసుకుంది. దీనికి అనుగుణంగా, 22న 3 రోజుల ప్రాంతీయ పాస్పోర్ట్ అధికారుల (ఆర్‌పిఓ) కాన్ఫరెన్సు ఢిల్లీలో జూన్ 22-24 నిర్వహించడం జరిగింది. పాస్పోర్ట్ సేవా దివస్ విదేశాంగ మంత్రి తన సందేశంలో 2023లో పౌరులకు మంత్రిత్వ శాఖ 1.65 కోట్ల పాస్పోర్ట్ సంబంధిత సేవలను అందించిన పాస్పోర్ట్ మరియు సంబంధిత సేవలలో దాదాపు 15% మెచ్చుకోదగిన వార్షిక వృద్ధిని డా. ఎస్. జైశంకర్ ప్రశంసించారు. పౌరుల అనుభవాన్ని మరింత మెరుగుపరిచేందుకు సరికొత్త టెక్నాలజీల శక్తిని ఉపయోగించడాన్ని కూడా ఆయన తెలియజేసారు. పాస్పోర్ట్ డెలివరీ కార్యక్రమం భారత ప్రభుత్వం యొక్క సమర్థవంతమైన సేవా డెలివరీ యొక్క అత్యంత విజయవంతమైన మరియు బాగా ప్రశంసించబడిన మోడల్లలో ఒకటిగా ఆయన ప్రశంసించారు.

### ముఖ్యమంత్రి పర్యటనకు

## కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు

బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు పోలీసు అధికారులు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ.
బందోబస్తు నిర్వహించే సమయంలో విధుల పట్ల పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.
జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి



**మచిలీపట్నం, జూన్ 26 ఆంధ్రపత్రిక:** నేడు అనగా గురువారం తాడిగడప 100 అడుగుల రోడ్డు నందుగల అనుమోలు గార్డెన్స్ నందు స్వర్గీయ రామోజీ రావు సంస్మరణ కార్యక్రమ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ప్రారంభం నుండి సంస్మరణ సభ ముగిసేంతవరకు బందోబస్తు విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, పటిష్ట బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. వెంకటేశ్వరరావు ఏ ఆర్ అడిషనల్ ఎస్పి ఎస్ వి డి ప్రసాద్ ఇతర పోలీసు అధికారులతో కలిసి బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరవ్వాలని కాన్వాయ్ వచ్చే మార్గం నుండి సభావేదిక వరకు ఉన్న పాయింట్లో ఉండే అధికారులు మరియు సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, ట్రాఫిక్ బందోబస్తులో ఉండే అధికారులు ట్రాఫిక్ నియంత్రణ మరియు మళ్లింపు సవ్యంగా జరిగేలా చూడాలి. విధుల్లో పాల్గొనే సిబ్బంది పరిశుభ్రమైన యూనిఫామ్ ధరించి, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ మీ విధులు ఉండాలి. సీఎం కాన్వాయ్ మార్గంలో ఏర్పాటుచేసిన బారికేడ్ల వద్ద జాగ్రత్తగా వ్యవహరిస్తూ, సమూహాలను అదుపు చేస్తూ, మహిళలను అదుపు చేసే క్రమంలో మహిళా ఉద్యోగులు తప్పకుండా ఆ ప్రాంతంలో ఉండేలా చూడాలి. ముఖ్యమంత్రి గారిని చూడడానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలగకుండా నిబద్ధతగా ఉండాలన్నారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందించడంతోపాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముఖ్యమంత్రి పర్యటన పూర్తి చేయాలని తెలిపారు.

## సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ



**విజయవాడ,జూన్ 26(ఆంధ్రపత్రిక):** ఇటీవల ఫిబ్రవరి నెలలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ సెకండ్ లెవెల్ ఒలంపియాడ్ (ఎస్.ఓ.ఎఫ్) పరీక్షలలో తమదైన ప్రతిభను కనబరచిన వీరమాచినేని పద్దయ్య సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు 9 వ తరగతికి చెందిన జి.శ్రీ నిధి - అంతర్జాతీయ ఆంగ్ల విభాగములో (ఎస్.ఓ.ఎఫ్) బంగారు పతకం మరియు రూ.5000నగదు బహుమతి మరియు ధ్రువపత్రం పొందింది. వై. ఇషిత జాతీయ సైన్సు విభాగంలో (ఎస్.ఓ.ఎఫ్) జోనల్ బహుమతి రూ.500 నగదు బహుమతి మరియు ధ్రువపత్రము పొందింది. ఈ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ మేడా సీతారామయ్య,వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి కుప్ప రోజ్ మేరీలు అభినందిచారు.

### కినౌచి డార్క్ ఎడిషన్ ఎయిర్ కండీషన్‌ను

## పరిచయం చేసిన హాయర్ ఇండియా




**విశాఖపట్నం,జూన్ 26(ఆంధ్రపత్రిక):** భారతదేశంలో హెూమ్ అప్లయన్సెస్‌లో అగ్రగామి సంస్థగా ఉంది హాయర్ ఇండియా. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తుల్ని భారతీయ వినియోగదారులకు అందించిన హాయర్ ఇండియా ఎప్పటికప్పుడు సరికొత్త ఆవిష్కరణలతో సంచలనాలు సృష్టిస్తూనే ఉంది. ఇక హాయర్ అప్లయెన్సెస్ ఇండియా, వరుసగా 15 ఏళ్లు గ్లోబల్ మేజర్ అప్లయెన్సెస్ బ్రాండ్‌గా నెంబర్ వన్ గా ఉంది. అలాంటి హాయర్ ఇండియా అప్లయన్సెస్ నుంచి ఇప్పుడు మరో అద్భుతమైన ఉత్పత్తి వస్తోంది. అదే కొత్త కినౌచి డార్క్ ఎడిషన్ ఎయిర్ కండీషనర్. వినూత్న సాంకేతికత మరియు ప్రీమియం సౌందర్యాల సంపూర్ణ కలయికతో ఈ ఉత్పత్తిని ప్రారంభించింది హాయర్ ఇండియా. వినియోగదారులకు అత్యుత్తమ కస్టమర్ అనుభవాన్ని అందించడానికి ఈ క్యూరేటెడ్, కొత్త ఎయిర్ కండీషనర్ ను రూపొందించారు. 10 సెకన్లలో సూపర్‌సోనిక్ కూలింగ్, ఫ్రాస్ట్ సెల్ఫ్-క్లీన్ టెక్నాలజీ, హెక్సా ఇన్వర్టర్ టెక్నాలజీ, ఇంటెల్లి కన్వర్టిబుల్ 7-ఇన్-1 లాంటి అధునాతన సాంకేతికతలు ఇందులో ఉన్నాయి. ఈ ఎయిర్ కండీషనర్ 1.6 మరియు 1.0 టన్ లలో లభిస్తుంది. ఇది అన్ని రిటైల్ ఛానెల్‌లలో అందుబాటులో ఉంటుంది. భారతీయ వినియోగదారుల కోసం వినూత్నమైన ఉత్పత్తులను అన్ని వేళలా అందించేందుకు కట్టుబడి ఉంది హాయిర్ ఇండియా. రోజురోజుకి మారిపోతున్న వినియోగదారుల డిమాండ్లను తీర్చేందుకు నిరంతరం అభివృద్ధి చెందుతోంది. కస్టమర్-ఆధారిత ఆవిష్కరణలపై దృష్టి సారించి, బ్రాండ్ కొత్త లాంచ్‌తో వినియోగదారులకు ప్రీమియం అనుభవాన్ని అందించడంపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా హాయర్ అప్లయన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్.ఎస్ సతీష్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "హాయర్ ఇండియాలో, వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం మా బాధ్యత. వినియోగదారుల రోజువారీ జీవితాన్ని తెలివిగా, సౌకర్యవంతంగా ఉండేందుకు వినూత్న పరిష్కారాలను ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉంది. అంతేకాకుండా చూడ్డానికి అందంగా రూపొందించబడిన ప్రీమియం ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని అదే సమయంలో పర్యావరణ వ్యవస్థను క్యూరేట్ చేయడంపై కూడా మేము దృష్టి సారించాము. వినియోగదారులకు కావాల్సిన అంశాలతో రూపొందించే ఆవిష్కరణలకు కట్టుబడి ఉంది. అందులో భాగంగానే కినౌచి డార్క్ ఎడిషన్ తో ఎయిర్ కండీషనర్ రూపొందించింది. ఈ ఎయిర్ కండిషనర్లు భారతదేశంలో తయారు చేయబడ్డాయి. అన్నింటికి మించి భారతీయ మార్కెట్ కోసం ఖచ్చితంగా రూపొందించబడ్డాయి. ఈ ఎయిర్ కండీషనర్‌తో, మే ము అధునాతన ఫీచర్‌లతో కూడిన ప్రీమియం ఉత్పత్తిని వినియోగదారులకు అందిస్తున్నాము, వారు వేసవి వేడిని సమర్థత మరియు శైలి రెండింటితో ఎదుర్కోగలరని నిర్ధారిస్తాము అని అన్నారు.

### జీ తెలుగు అందిస్తున్న

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఊరు పేరు భైరవకోన

ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు..




**అమరావతి, జూన్ 26,(ఆంధ్రపత్రిక):** జీ తెలుగు ఈ ఆదివారం మరో సూపర్ హిట్ హారర్ థ్రిల్లర్‌తో మీ ముందుకు రాబోతోంది, ఆసక్తికంమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన జూన్ 30, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రదర్శన కానుంది. 'ఊరు పేరు భైరవకోన' సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది బసవ (సందీప్ కిషన్) తన స్నేహితుడు జాన్ (వైవా హర్ష)తో కలిసి ఓ దొంగతనం చేస్తాడు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తప్పించుకుంటూ అనుకోకుండా భైరవకోన అనే ఊరిలోకి వస్తారు అయితే, ఈ ఇద్దరితో పాటు గీత (కావ్య థాపర్) కూడా ఆ ఊళ్ళోకి వస్తుంది. ఇంతకే, ఆ భైరవకోన ఊరు ప్రత్యేకత ఏంటి ?, అక్కడ కనిపించే మనుషులు ఎవరు? గరుడ పురాణంలో కనపడకుండా పోయిన నాలుగు పేజీలకి భైరవకోనకి మధ్య ఉన్న సంబంధం ఏంటి? అనే విషయాలు తెలియాలంటే ఊరు పేరు భైరవకోన సినిమా చూడాల్సిందే!.ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు 'ఊరు పేరు భైరవకోన' సిద్ధమైంది. విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి. రవికుకర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

## భక్తుల సౌకర్యార్థం చేయవలసిన

# ఏర్పాట్లపై సమావేశం

### శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి



**విజయవాడ,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** దేవస్థానం నందు రానున్న ఆషాడ మాసం మరియు శాకాంబరీ దేవి ఉత్సవములు పురస్కరించు కొని భక్తుల సౌకర్యార్థం చేయవలసిన ఏర్పాట్లు గురించి మహా మండపం 4వ అంతస్తు నందు ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు ఆలయంలోని అన్ని విభాగముల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం నందు ఆలయ కార్యనిర్వహణాధికారితో పాటుగా ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ మరియు వైదిక సిబ్బంది, కార్యనిర్వాహక ఇంజినీర్లు కే.వి.ఎస్ కోటేశ్వర రావు, లింగం రమ పర్యవేక్షకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం నందు ఆషాడ మాసం (06-07-2024 నుండి 05-08-2024) మరియు దేవస్థానం నందు జూలై 19 నుంచి 21 వరకు నిర్వహించు శాకంబరీ దేవి ఉత్సవ ముల గురించి, వివిధ విభాగముల వారు చేపట్టవలసిన విధుల గురించి చర్చించారు. గతంలో శాకంబరి దేవి ఉత్సవములను రైతులు, వ్యాపారులు మరి యు అందరూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు సమర్పించి శాకంబరీ దేవి ఉత్సవముల నందు పాలు పంచుకుని దిగ్విజయం చేయడం జరిగిందని, ఈ ఏడాది కూడా ప్రజలు అందరూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు దేవస్థానం నందు సమర్పించి రసీదు పొంది శాకంబరీ దేవి ఉత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించుటలో పాలు పంచుకొని అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అదేవిధంగా ఆషాడ మాసం సందర్భంగా జగజ్జనని అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున పవిత్ర సారే సమర్పించు సందర్భంగా భక్తుల కొరకు దేవస్థానం వారు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆలయం నందు వర్షాలు సమృద్ధిగా పడి, పాడి పంటలతో రాష్ట్రం మరియు రైతులు సుభిక్షంగా ఉండాలని నిర్వహించు శాకంబరీ దేవి ఉత్సవములలో అందరూ పాలుపంచుకొని అమ్మవారి స్వామి వారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు. మరియు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల కమిటీ వారు గత సంవత్సరంల వలే ఈ ఏడాది కూడా జులై 14న బ్రాహ్మణ వీధి, జమ్మిదొడ్డి నుండి ఊరేగింపుగా బయలుదేరి ఆలయంకు చేరుకొని అమ్మవారికి బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించుటకు కావలసిన ఏర్పాట్లు గురించి చర్చించారు.

## రామోజీరావు సంస్మరణ సభ

# ఘనంగా నిర్వహించాలి

### గృహ నిర్మాణ, సమాచార శాఖామంత్రి కొలుసు పార్థసారధి



**పెనమలూరు, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** స్వర్గీయ రామోజీరావు సంస్మరణ సభ ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఈనెల 27వ తేదీ పెనమలూరు మండలం తాడిగడప- ఎనికెపాడు 100 అడుగుల రోడ్డు అనుమోలు గార్డెన్స్ లో నిర్వహించనున్న రామోజీరావు సంస్మరణ సభ కార్యక్రమం ఏర్పాట్లు బుధవారం పలువురు మంత్రులు పరిశీలించారు. రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, ఏపీ సి ఆర్ డి ఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, సృజన, ఇరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, అధికారులతో కలిసి మంత్రి కొలుసు పార్థసారథి ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పేదల ఆర్థిక పరిస్థితులు వారి అవసరాలకు అనుగుణంగా మెరుగుపరచిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని, చిన్న బడ్జెట్ తో గొప్ప సినిమాలు తీసి గొప్ప విజయాలు సాధించి సినీ రంగానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ముఖ్యంగా రైతులను ఎడ్యుకేట్ చేసేందుకు అన్నదాత పత్రిక ద్వారా ఎనలేని కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి ఆయన చేసిన సేవలను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని, సినీ రంగ ప్రముఖులు ఎందరో ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారన్నారు. రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వర్గీయ రామోజీరావు పత్రికా, సినీ రంగానికి ఎనలేని సేవలు చేశారని, వారికి ఘనంగా నివాళులర్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, దేశవ్యాప్తంగా ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని, ఇందుకోసం అధికారులు సకల ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. పోలీస్ శాఖ ఐజి అశోక్ కుమార్ ,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, సంపత్ కుమార్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, అదనపు సంచాలకులు వాణి, సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు కిరణ్, కస్తూరి, సిఐఇ మధుసూదన్, ఆర్ ఐ ఈ కృష్ణారెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారతదేశంలో పదేళ్లు పూర్తి చేసుకున్న

# షవోమీ ఇండియా




**విజయవాడ,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** భారతదేశంలో సముదాయ సంక్షేమానికి ఒక దశాబ్దం పాటు ఆవిష్కరణలను, సహకారాన్ని అందించిన సందర్భంలో, ప్రపంచ సాంకేతిక నాయకునిగా కొనసాగుతున్న షవోమీ ఇండియా, క్రికెటర్, క్యాన్సర్ నుంచి బయటపడిన యువరాజ్ సింగ్ నెలకొల్పిన లాభాపేక్షలేని సంస్థ యువరాజ్ సింగ్ ఫౌండేషన్ యు వియ్ కెన్ తో సరికొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించింది. స్వస్త్ మహిళా స్వస్త్ భారత్ ప్రాజెక్ట్‌లో భాగంగా 15 రాష్ట్రాల్లో 12 నెలల పాటు 1.50 లక్షల మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్‌ను పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తక్కువ ప్రాతినిధ్యం, తక్కువ వనరులు ఉన్న సంఘాలపై ఈ ప్రాజెక్టు దృష్టిసారించింది. ఎక్కువ ప్రభావం, చేరికకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటే షవోమీ చేపట్టిన ఈ ప్రయత్నం భారతదేశంలో ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాలలో అత్యంత ఉన్నతమైనదని షవోమీ ఇండియా అధ్యక్షుడు మురళీకృష్ణన్ బి పేర్కొన్నారు.

## హెచ్ఐపీఈసీ విధానంలో అపెండిక్స్ క్యాన్సర్‌కు

# ఏవోఐలో విజయవంతంగా చికిత్స



**విజయవాడ,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** అపెండిక్స్‌కు వేరే హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న తరువాత తీవ్రమైన కడుపు నొప్పి, బొడ్డు హెర్నియా ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న 54 ఏళ్ల పురుషునికి కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏవోఐ)లో విజయవంతంగా చికిత్స అందించారు. అతను లో-గ్రేడ్ మ్యూకినస్ అపెండిషియల్ నియోప్లాజమ్ అనే అపెండిక్స్‌లో ఉద్భవించే అరుదైన క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. రోగి పొత్తికడుపు నుండి క్యాన్సర్ కణజాలాన్ని తొలగించడానికి సైటోరేడక్టివ్ సర్జరీ చేయించుకున్నాడు. దీనిలో భాగంగా పెద్దప్రేగు, పెరిటోనియం యొక్క భాగాన్ని తొలగించడం చేశారు. దీని తర్వాత హైపర్‌థెర్మిక్ ఇంట్రాపెరిటోనియల్ కీమోథెరపీ (హెచ్ఐపీఈసీ) చేశారు. ఆ భాగంలో మిగిలిన క్యాన్సర్ కణాలను తొలగించడానికి ఉదర కుహరానికి హైపర్‌థెర్మిక్ కీమోథెరపీ చికిత్స చేయబడింది. ఈ సంక్లిష్ట ప్రక్రియను డాక్టర్ శ్రీకాంత్ కోటగిరి, డాక్టర్ విజయ్ కోడూరు నేతృత్వంలోని ప్రత్యేక శస్త్రచికిత్స బృందం నిర్వహించింది, డాక్టర్ మృదుల టి, డాక్టర్ ఉమాతో కూడిన అనస్థీషియా బృందం వీరికి సహకరించింది.

## వైఆర్జీ కేర్ సునీతి సోలమన్

# మెమోరియల్ సింపోజియం ప్రకటన



**విశాఖపట్నం,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** వైఆర్ గైతోండే మెడికల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (వైఆర్జిఎంఈఆర్ఎఫ్) యొక్క యూనిట్ అయిన వై ఆర్ జీకేర్ సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంను నిర్వహించనున్నట్టు వైఆర్జిఎంఈఆర్ఎఫ్ మేనేజింగ్ ట్రస్టీ సునీల్ సుహాస్ సోలమన్ ప్రకటించారు. ఈ సింపోజియం పద్మశ్రీ డాక్టర్ సునీతి సోలమన్, వైఆర్జిఎంఈఆర్ఎఫ్ వ్యవస్థాపక ధర్మకర్త ఆరోగ్య సంరక్షణకు ఆమె చేసిన సేవలకు స్మారక చిహ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఈవెంట్ విశిష్ట అతిథులు, సహకారులు, కమ్యూనిటీ నాయకులు ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఆమె జీవితాన్ని జరుపుకోవడానికి ప్రజారోగ్య పరిశోధనలో ప్రస్తుత పురోగతుల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారన్నారు. సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంలో జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీ (జి హెచ్ యు)లోని స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ గ్రెగొరీ లూకాస్, గుప్తా-క్లిన్స్కీ ఇండియా ఇన్‌స్టిట్యూట్ కో-చైర్ డాక్టర్ అమిత గుప్తా ప్రజెంటేషన్‌ను ప్రదర్శిస్తారన్నారు. భారతదేశానికి ఇన్స్టిట్యూట్ యొక్క నిబద్ధత. దీని తర్వాత కోవిడ్-19 నుండి పాఠాలపై ప్యానెల్ చర్చ జరుగుతుంది, ఇక్కడ జిహెచ్యూ, అబాట్ లాబొరేటరీల నిపుణులు, క్లినికల్ ప్రోటోకాల్‌లను స్థాపించడం, సామాజికంగా దూరమైన ప్రపంచంలో పరిశోధనలు చేయడం భవిష్యత్తులో వచ్చే అంటువ్యాధులకు సంబంధించిన డయాగ్నోస్టిక్ లను అభివృద్ధి చేయడం వంటి కీలకమైన అంశాలను కవర్ చేస్తారని తెలిపారు. మరింత సమాచారం కోసం, దయచేసి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ వై ఆర్ జీ కేర్ డాట్ ఓఆర్జి ని సందర్శించాల్సిందిగా కోరారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** తూర్పు నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని శాసనసభ్యులు గద్దె రామమోహన్ తెలిపారు. బుధవారం సాయంత్రం 3వ డివిజన్ నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్ లో స్థానికులను కలిసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు వారికి గద్దె రామమోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాలనీ సమస్యలపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ కాలనీ వాసులతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం అందించిన ప్రజల రుణం తీర్చుకుంటానని, ప్రభుత్వ పరంగా ఏ సమస్య వచ్చినా తనకు గానీ లేదా తన కార్యాలయంలో గానీ తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని గద్దె రామమోహన్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో తూర్పు నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకుని, సుందర నగరంగా విజయవాడను తీర్చిదిద్దుకుందాం అన్నారు. కాలనీలో డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరిత గతిన సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ కృష్ణమోహన్, యలమంచిలి రాజేంద్ర ప్రసాద్ (పండు), గద్దె రమేష్, దాడి సుబ్బారావు, వీరమాచినేని పూర్ణచంద్రరావు, గొల్లపల్లి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## సవితమ్మని మర్యాదపూర్వకంగా కలిసిన

# అడ్వకేట్ రమా పావని



**విజయవాడ,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సవితమ్మని మర్యాద పూర్వ కంగా కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు (మాజీ) గ్రామాభి వృద్ధి మహిళా మండలి వ్యవ స్థాపక అధ్యక్షురాలు అడ్వకేట్ రమా పావని రాయల్ పెనుగొండ ఆర్ అండ్ బి బంగ్లా నందు సవితమ్మని కలిసి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులుగా అధికారాలను చేపట్టిన శుభ సందర్భముగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి తన పుట్టినరోజు సందర్భంగా సవితమ్మను కలవడం తనకు గిఫ్ట్ గా భావిస్తు న్నానని అలాగే ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల మాటను శిరసా వహిస్తున్నటువంటి సవిత మ్మకి తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కారణం తాను మంత్రి పదవులను అధిరోహించినప్పటికీ తనను మొదటి నుంచి అక్క అని పిలుస్తున్న సవితమ్మ ఇప్పుడు కూడా తనను ఆప్యాయంగా అక్క అని నవ్వుతూ పలకరించి దగ్గరకు తీసుకున్న విధానం తనకు పుట్టినరోజు బహుమతిగా భావిస్తూ చాలా సంతోషి స్తున్నాను అని లాయర్ రమా పావని రాయల్ తెలియజేసినారు.

## తాటిబెల్లం కేఫ్ చిరుధాన్యాల అల్పాహారశాలను

# ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**మైలవరం, (గొల్లపూడి), జూన్ 26 (ఆంధ్రపత్రిక):** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో నూతనంగా ఏర్పాటు చేసిన తాటిబెల్లం కేఫ్ చిరుధాన్యాల అల్పాహారశాల దుకాణాన్ని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు బుధవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయనకు కేఫ్ యాజమాన్యం ఘనంగా స్వాగ తం పలికింది. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాఫీని స్వీకరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్తు తూచ్..!

### 200 యూనిట్లు లోపు వినియోగించిన వారికి కరెంట్ షాక్‌లు తప్పవా?

### జూన్ నెలలో బిల్లులు సిక్స్ స్టెప్పు వ్యాలిడిటీ ఆధారంగా లబ్ధిదారుల సంఖ్య భారీగా కుదింపు



**మచిలీపట్నం, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్ సి ఎస్టీలకు ఏపీఎస్పీ డిసిఎల్ షాక్ ఇచ్చింది. మే నెలలో నిర్దేశించిన దానికన్నా తక్కువ వినియోగించిన పలువురు లబ్ధిదారు లకు జూన్ నెలలో బిల్లు చేతికి ఇచ్చింది. ఆ బిల్లు పట్టుకుంటే వారికి షాక్ కొట్టింది. లబ్ధిదారుల సంఖ్య కుదించడానికి సిక్స్ స్టెప్పు వ్యాలిడిటీని ఆధారంగా చేసుకుని ఈ బిల్లులు ఇచ్చినట్టు తెలుస్తోంది. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే ఎస్సీ, ఎస్ టిలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఎస్ సి, ఎస్టీ కాలనీలకు వెలుపల ఉండే వారికి విద్యుత్ రాయితీని గత ప్రభుత్వం తొలగించే ప్రయత్నం చేసింది. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గింది. తాజాగా ఎన్నికలు ముగిసిన వెంటనే నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యే క్రమంలో మరో రూపంలో విద్యుత్ సంస్థ చార్జీల బాదుడు ప్రారంభించింది. 200 యూనిట్లకు తక్కువ వినియోగించిన అనేక మంది ఎస్. సి, ఎస్టీ లకు బిల్లులు షాక్ కొట్టేలాగా చేతికి చేరాయి. చల్లపల్లి మండలం వెలివోలుకు చెందిన కుంపటి బేబీ సరోజినీ 72 యూనిట్లుకు 200 రూపాయలు, కుంపటి బాబురావు 96 యూనిట్లుకు 250 రూపాయలు, ఇదే గ్రామములోని ఎస్ టీ లకు సంబంధించి కట్టా అచ్చమ్మకి 110 యూనిట్లకు 438 రూపాయలు ఈ మండలం లోనే చింతాలు కు చెందిన బండారు కోటీశ్వరావుకి 157 యూనిట్లకు 1106 రూపాయలు బిల్లు చెల్లించాల్సిందిగా ఎలక్ట్రిసిటీ శాఖ బిల్లులు ఇచ్చింది. ఆ బెల్లులు చూసి ఒక్కసారిగా గగ్గోలు చెందారు. వెలివోలు దళిత వాడలో 110 దళిత కుటుంబాలకు గానూ గతంలో ఎప్పుడూ బిల్లు కట్టని 80 కుటుంబాలకు ఈ నెలలో బిల్లు వచ్చిందని చెపుతున్నారు. వీరికి 200 యూనిట్లలోపు ఉచిత పథకం వర్తిస్తుందని ఇన్నాళ్లు బిల్లులు కట్టలేదు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 2,03,976 మంది ఎస్సీ, ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. తాజాగా వీరిలో అనేక మందికి బిల్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎస్సీ, ఎస్టీ కాలనీలో ఇల్లు, మరొకరికి అద్దెకు ఇచ్చి ఉన్నా, లబ్ధిదారుడి పేరు మీద ఒకటికి మించి అదనపు సర్వీసు మీటర్లు ఉన్నా, లబ్ధిదారుడు ప్రభుత్వ ఉద్యోగి అయినా, 3.5 ఎకరాలకు మించి వ్యవసాయ భూమి, 1000 చదరపు అడుగులు మించిన గృహం, నాలుగు చక్రాల వాహనం, ఆదాయపు పన్ను తదితరాలను ఆధారంగా చేసుకుని విద్యుత్ సంస్థ లబ్ధిదారుల వడపోత చేసినట్టు తెలుస్తోంది. గతంలో ఏ కారణాన లబ్ధిదారుని అనర్హుడిగా పేర్కొంది వెంటనే వివరాలు ఇచ్చేవారు. ప్రస్తుతం కారణాలను విశ్లేషించకుండా విద్యుత్ సంస్థ వివరాలు గోప్యంగా ఉంచుతోంది. దీంతో లబ్ధిదారులు తీవ్ర మానసిక వేదనతో తమకు ఎందుకు ఉచిత విద్యుత్ తొలగించారో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా లబ్ధిదారులకు విద్యుత్ శాఖ అధికారులు పూర్తి వివరాలు సమగ్రంగా తెలియజేసి వారికి న్యాయం అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. మరి ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరిగేనా?

## పదోసారి లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన

# పోతబోయిన సితారత్నం సాయిబాబు



**కోడూరు, జూన్26 (ఆంధ్రపత్రిక):** కోడూరు మండల అధ్యక్షునిగా 10వ సారి ఎంపికైన పూతబోయిన సీతా రత్న సాయిబాబు నియమించినారు. 210 దేశాల్లో ప్రజాదారణ పొందుతున్న అతిపెద్ద స్వచ్ఛంద సేవ సంస్థ లయన్స్ క్లబ్ అవనిగడ్డ నియోజకవర్గం లోని కోడూరు మండలానికి అధ్యక్షునిగా 2024-25వ సంవత్సరానికి గాను10వ సారి పూతబోయిన సీతా రత్న సాయి బాబును నియమిస్తున్నట్లు నియామక పత్రాలు అందజేసినట్లు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరిరావు తెలిపారు. ఈ సందర్భంగా పలువు రు రాజకీయ, ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## కేబుల్ వైర్ల వరుస దొంగతనాలతో

# బెంబేలెత్తున్న రైతులు

**నూజివీడు,జూన్26 (ఆంధ్రపత్రిక):** ముసునూరు మండలంలో రైతుల గగ్గోలు వరుసగా కేబుల్ వైర్లు దొంగతనంతో అల్లాడిపోతున్న రైతులు, రేయింబవళ్లు కాపలా కాస్తున్న ఆచూకీ దొరకని దొంగలు. దానికి తోడు ముసునూరు మండలం కాట్రేనిపాడు లో ఒక ఇంటి తలుపులు బద్దలు కొట్టి లక్ష రూపాయలు దోచుకు వెళ్లిన వైనం. అర కొర సిబ్బందితో ముసునూరు పోలీస్ స్టేషన్. కనీసం ఒక్క బీటైనా పడని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో పోలీసులు చాలీచాలని సిబ్బందితో నేరాలను అరికట్టగలరా. మూతబడిన సిసిఎస్ పోలీస్ స్టేషన్ ఓపెన్ చేస్తారా. రైతుల బోర్లవద్ద దొంగతనాలను పోలీసులు నివారించగలరా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

## రాబోయే రోజులు

# ప్రజలకు స్వర్ణ యుగమే..

**టిడిపి రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్**

**మచిలీపట్నం, జూన్ 26 ఆంధ్ర పత్రిక:** రాబోయే రోజులు ప్రజలకు స్వర్ణ యుగమేనని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్రెపాటి గోపిచంద్ అన్నారు. రాష్ట్రంలో సంబరాలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా పింఛన్ లను ఎన్టీఆర్ పరిచయం చేశారన్నారు.టీడీపీకి మాత్రమే పింఛన్లపై పేటెంట్ ఉందన్నారు.ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేయడంతో ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోందన్నారు. మూడు నెలలకి కలిపి జూలై 1న రూ. 7000ల పింఛన్ అందించడానికి కేబినెట్ ఆమోదించడం హర్షణీయం అన్నారు.పెంచిన నాలుగువేల పింఛన్‌లో రూ 2,845ను చంద్రబాబే పెంచారన్నారు. మిగిలిన వారు పెంచింది కేవలం 1100 చిల్లర మాత్రమే అన్నారు.

అన్ని హామీలు అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి ఏ హామీని అమలు చేశారో చెప్పడానికి చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. పదవి పోయి పదిరోజులు కూడా కాకుండానే అది ఎప్పుడు చేస్తారు ఇది ఎప్పుడు చేస్తారు అంటూ పేర్ని నాని లాంటి నేతలు నోరు పారేసుకుంటున్నారని ఆరోపించారు. బుధవారం మచిలీపట్నం సిడింబి అగ్రహారంలో గొర్రెపాటి గోపీచంద్



నివాసం వద్ద జరిగిన మీడియా సమావేశంలో గొర్రెపాటి గోపీచంద్, పి. వి. ఫణి కుమార్‌లు మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన ఐదు గ్యారెంటీలు మొదటి సంతకం అమలుపై రాష్ట్ర ప్రజలు హర్షించారన్నారు. పింఛన్ మీద ఆదారపడిన వ్యక్తులు, మహిళలు చంద్రబాబు చేసిన మంచి పనిపై హర్షం వ్యక్తం చేశారన్నారు. ఎన్నికల స్టంట్ కోసం పింఛన్లు ఆపి వృద్ధుల మరణానికి కారణమైన పాపం జగన్మోహన రెడ్డిని వెంటాడిందన్నారు. సామాజిక బాధ్యతతో ఒంటరి మహిళలకు పింఛన్ ఇచ్చి వృద్ధులకు పింఛన్ పెంచి ఆదుకున్న మహనీయుడు చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధి కై పరితపిస్తున్న నాయకుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లో మాత్రమే అన్నారు. అలాంటి వ్యక్తులకు ప్రజల సహకారం, దీవెనలు అవసరం అన్నారు. కుటుంబాలకు వృద్ధులు బరువుకాదు బాధ్యత అనేది తెలి యజేసేందుకే పింఛన్‌ను అందజేస్తున్నారన్నారు. 2014 జూన్ నాటికి 39 లక్షలు ఉన్న పింఛన్ లను చంద్రబాబు 54,25,000 లకు పెంచారన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 1వ తారికే సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పింఛన్లు పంపిస్తారన్నారు. ప్రతి నెల నాలుగు వేల పింఛన్ ఇంటికి వస్తుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అన్నారు. చంద్రబాబు పాలనలో స్వర్ణయుగం మొదలవుతోందన్నారు. ఒకవైపు ఆదాయం పెంచుతూనే సంక్షేమానికి పెద్దపీట వేయబోతున్నామన్నారు. పేదల పట్ల, వృద్ధుల పట్ల, వితంతువుల పట్ల చంద్రబాబుకు ఏవిధమైన వైఖరి ఉందో పెంచిన పింఛనే తెలియజేస్తుందన్నారు. సంక్షేమ రాజ్యాన్ని తీసుకొస్తాం.రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజలు మోడీ, పవన్ కళ్యాణ్ చంద్రబాబు కు బాసటగా నిలిచారన్నారు.

## ప్రజా సమస్యలు

# వెంటనే పరిష్కరించండి

**మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించిన 45వ డివిజన్ ఇంచార్జ్ పివి ఫణి కుమార్. టిడిపి నాయకులు గంజాల రవికుమార్.**



**మచిలీపట్నం, జూన్ 26 ఆంధ్ర పత్రిక:** స్థానిక 45వ డివిజన్ లో ప్రధాన రహదారి పరిధి ఎక్కువగా ఉండుట వలన రైతు బజార్‌లో సైతం ఎక్కువ మొత్తంలో చెత్త ఉంటుందని దానిని తొలగించుటకు ఆటో బదులు ట్రాక్టర్ సమకూర్చాలని 45వ డివిజన్ ఇంచార్జి పివి ఫణి కుమార్, టిడిపి నాయకులు గంజాల రవికుమార్ కోరారు. డివిజన్‌లో డస్ట్ బిన్‌లు సరిగా లేవని, డంపర్ బిన్నులు కూడా డ్యామేజ్ అయి పనిచేయడం లేదని, పద్మావతి బీఈడీ కాలేజీ ఎదురుగా గల కల్వర్టర్ లో చెట్ల వ్రేళ్ళు చొచ్చుకుపోయి నీరు వెళ్లకుండా ఆగిపోవడంతో అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారని, వెంటనే కల్వర్ట్‌ని సరి చేసే చర్యలు తీసుకోవాలని కమీషనర్ కోరారు. మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న నటరాజ్ థియేటర్ దగ్గర మెయిన్ డ్రైన్ చాలా సన్నగా ఉండుటవలన మురుగునీరు బయటకు వచ్చి వ్యాపారస్తులకు, ప్రజలకు, తీవ్ర ఇబ్బందిగా ఉందని ఆ డ్రైనును వెంటనే పునః నిర్మించాలని మున్సిపల్ కమీషనర్‌ను కోరామన్నారు. జిల్లా కోర్టు సెంటర్లోని జిల్లా కోర్టుకు వచ్చే దారిలోని డ్రైన్ చెత్తతో నిండిపోయినందున పూడికను వెంటనే తీయించాలని కోరామన్నారు.45వ డివిజన్ సచివాలయంలో 11 బయోమెట్రిక్ మిషన్లకు గాను మూడు మిషన్లు మాత్రమే పనిచేస్తున్నాయని ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు ఇవ్వడానికి తీవ్ర ఇబ్బందిగా ఉంటుందని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమైన సమస్యలపై నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.

# శ్రీ శోభనాచల ఆలయ చరిత్ర పుస్తక ఆవిష్కరణ



**ఆగిరిపల్లి,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహస్వామి వార్లదేవ స్థానములో అగిరిపల్లి వాస్తవ్యులు వేమూరు వెంకట్రామ సుబ్రహ్మణ్యం శ్రీ శోభనాచల సుప్రభాతం మరియు స్వామి వారి స్తోత్రములు రచించి 1971 సంవత్సరంలో ముద్రించి స్వామివారికి సమర్పించగా తరువాత వారి కుమారులైన వేమూరు శ్రీనివాసమూర్తి వారి సోదర సోదరీమణులు అందరు కలసి వారి తండ్రి రచించిన శ్రీ శోభనాచల సుప్రభాతం పుస్తకములో నే స్వామివారి అలయచరిత్ర ముద్రించి ఈ రోజు స్వామి వారి సన్నిధిలో ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అలయ కార్యానిర్వహణాధికారి డి. సురేష్ బాబు.ఆలయ అర్చకులు మరియు గ్రంధకర్త వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లపై

# ఎడాపెడా పోలీసు కేసులు సరికాదు

**విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వద్లాని మాధవరావు**



**విజయవాడ పశ్చిమ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఆటో డ్రైవర్ల పై పోలీసులు ఎడా పెడా కేసులు పెట్టడం , జరిమానాలు విధించడం సరికాదని విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వద్లాని మాధవరావు అన్నారు. బుధవారం వన్ టౌన్ లోని శంకర్ కేఫ్ సెంటర్లోని మాధవరావు కార్యాలయంలో అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వద్లాని మాధవ రావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పాసింజర్లను దింపే సమయంలో పోలీసులు ఆటోల ఫోటోలు తీసి చలానాలు కట్టాలని వేధించడం సరికాదని అన్నారు. కుటుంబ పోషణ నిమిత్తం ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్లను సరిగ్గా చూడాలని, వారికి వచ్చే అరకొర ఆదాయాన్ని చలానాల రూపంలో కట్టాలనడం సరికాదని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో దివంగత శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు చేతుల మీదుగా తన అసోసియేషన్ ప్రారంభం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు మాధవరావు చెప్పారు. సమావేశంలో విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సనకా వెంకటేశ్వరరావు, సెక్రటరీ మజ్జి మురళీకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాగిత కృష్ణ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా

# ఫ్రూట్స్ పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు



**కృత్తివెన్ను,జూన్ 26 (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ జన్మదినోత్సవమును పురస్కరించుకుని పేషెంట్లకు ఆసుపత్రి సిబ్బందికి మండల తెలుగు దేశం పార్టీ తరపున ఫ్రూట్స్ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, మండల నాయకులు దాసరి బాల యేసు, పాలపర్తి తాతాజి, బుసిఏసుపాదం, అని రాజు, శ్రీను, పిన్నెంటి బాబు, జన్యావుల శ్రీను, జనసేన బిజెపి నాయకులు తోట దుర్గా రావు, తోట శ్రీను మరియు తెలుగు దేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర మేధో మదన సమాలోచనల

# సదస్సు విజయవంతం చేయండి

**ఏఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ వెంకటసుబ్బయ్య**



**నూజివీడు,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** నూజివీడు అమర భవన్లో జులై 6, 7 తేదీలలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మేధో మదన సమావేశముల సదస్సు విజయవంతం కోరుతూ ప్రిపరేషన్ కోసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ వెంకట సుబ్బయ్య, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కార్పొరేట్ సంపద పన్ను పెంపుదల చేయడం, నిధులు సమీకరించడాన్ని ఏఐటీయూసీ తో సహా కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్‌ను కలిసి విజ్ఞప్తి చేశాయి. వేతనం మీద ఆధారపడ్డ ఉద్యోగులకు ఆదాయ పన్ను సిలింగ్ పరిధిని రెట్టింపు చేయాలని, సామాజిక భద్రతకి 9000 పెన్షన్ ఉండాలి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి, 8వ పే కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి, లేబర్ కోడ్లను రద్దుచేసి, పాత కార్మిక చట్టాలను అమలు చేయాలి. స్కీం వర్కర్ల జీతాలు ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా పెంచాలి, ఈపీఎఫ్ ,ఈఎస్ఐ అమలు చేయాలి,రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలి, బ్యాంకులు, భీమ ఇన్సూరెన్స్ ప్రైవేటీకరణను ఆపాలి, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, పిఎసిఎస్ నాయకులు ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి ఛానల్ రిపోర్టర్

# సత్యనారాయణకు మాతృవియోగం

**సంతాపం తెలియజేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు**



**కృత్తివెన్ను, జూన్26 (ఆంధ్రపత్రిక):** ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి కృష్ణా జిల్లా ,కృత్తివెన్ను మండలం ఈసి మెంబర్, సాక్షి టీవీ ఛానెల్ రిపోర్టర్ గనియాడ సత్యనారాయణ, మాతృమూర్తి గనియాడ చంద్రమ్మ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందరు. బుధవారం ఉదయం ఏపీయూడ బ్ల్యూజే రాష్ట్ర కమిటి సభ్యులు, కృష్ణా జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చందమామ బాబు,ఉమ్మడి కృష్ణాజిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు నందిగామ శివ శంకర వర ప్రసాద్,యూనియన్ సభ్యులు మాగంటి కనక చింతయ్య ,పెడన నియోజకవర్గ పాత్రికేయులు లాజర్,కృత్తివెన్ను మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, అంజిబాబు, ఈశ్వరరావు, పట్టపు రమేష్ తదితరులుగనియాడ చంద్రమ్మ మృతదేహాన్ని సందర్శించి ఘననివాళులర్పించి, వారి కుటుంబసభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకొంటూ తమ సంతాపన్ని వ్యక్తంచేశారు.

## ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించిన

# డిఎల్పీవో కార్యాలయ ఏవోకి ప్రశంసా పురస్కారం



**నూజివీడు, జూన్26 (ఆంధ్రపత్రిక):** 2024 అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల విధులలో భాగంగా నూజివీడు డివిజనల్ పంచాయతీ అధికారి వారి కార్యాలయములో పరిపా లన అధికారిగా పనిచేయు చున్న యం.వి. యస్. సత్య నారాయణను ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రముల బోర్డర్ చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం చెక్ పోస్టుకి యస్ యస్ టి టీమ్ ఇన్చార్జిగా నూజివీడు రెవెన్యూ డివిజ నల్ అధికారి నియమించారు. ఆయన ఎన్నికల ముందు మరియు తర్వాత కూడా 71 రోజులు పాటు చెక్ పోస్ట్ ఇంచార్జిగా ఎంతో సమర్ధ వంతముగా విధులు నిర్వహించారు. ఎలక్షన్ల అబ్జర్వర్లు మరియు ఇతర అధికారులు చెక్ పోస్టను విజిట్ చేసిన సందర్భములలో వారికి చెక్ పోస్ట్ నందే విధులు నిర్వర్తిస్తూ అందుబాటులో ఉండే వారు. వీరు నిబద్ధతో ఎన్నికల విధులను నిర్వర్తించి ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ కార్యక్రమమునకు విశిష్ట అతిథిగా హాజరైన నూజివీడు డి.యస్.పి గౌరవనీ యులు లక్ష్మయ్య వారితో ముఖ్య అతిథి మరియు నూజివీడు రెవెన్యూ డివిజనల్ అధికారిణి వై.భవాని శంకరి చేతుల మీదుగా ప్రశంసా పత్రమును మంగళవారం సాయంత్రం అందజేసినారు.

## పల్నాడు జిల్లాలో

# తాగునీటి చెరువులు నింపాలి

**శాశ్వత త్రాగునీటి పథకం చేపడతాం.. సింగర చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఫిల్టర్ బెడ్లు, లీకేజీ మరమ్మత్తులు చేసి శుద్ధ త్రాగునీరు అందించాలి**



**వినుకొండ,జూన్ 26 (ఆంధ్రపత్రిక) :** పల్నాడు జిల్లాలోని త్రాగునీటి చెరువులను సాగర్ జనాలతో నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ పట్టణానికి త్రాగునీరు సరఫరా చేసే సింగర చెరువును బుధవారం ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో నీటిమట్టం తగ్గుతుందని, చెరువులో ఉన్న నీరు నెల రోజులు వస్తాయని, సాగర్ కుడి కాలువ ద్వారా త్రాగునీరు విడుదల చేసి చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడటం జరిగిందన్నారు. కృష్ణ రివర్ బోర్డుతో మాట్లాడి త్వరలో చెరువులకు త్రాగునీరు సరఫరా చేయిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఫిల్టర్ బెడ్లు శుభ్రంగా లేకపోవడం, లీకేజీ ఉండటం వలన కలుషిత నీరు సరఫరా జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి, లీకేజీ మరమ్మత్తులు చేపట్టి శుద్ధమైన త్రాగునీటిని ప్రజలకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. మరమ్మత్తులకు ఒక రోజు నీటి సరఫరా నిలిపి వేసి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ అధికారులు చెప్పడం జరిగిందని ప్రజలు గమనించవలసిందిగా కోరారు. టిడిపి హయాంలో పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి 161 కోట్లు నిధులను కేంద్రం నుండి తీసుకొస్తే ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. 70 శాతం కేంద్రం నిధులు ఇస్తే 30% రాష్ట్ర వాటా చెల్లిస్తే శాశ్వతంగా త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యేదని, నాడు ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కోట్లు త్రాగునీటి పథకం నిధులు నిలిచిపోయాయన్నారు. తిరిగి ప్రజలు మాకు అవకాశం ఇచ్చారని, మూడేళ్లలో వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే చెరువుకు వెనుక భాగంలో ఉన్న చెరువును శుభ్రం చేసి, చెరువు మట్టాన్ని పెంచి త్రాగునీటిని నింపేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, జనసేన నాయకులు నిశంకరావు శ్రీనివాసరావు, నాగశ్రీను రాయల్, మున్సిపల్ కమిషనర్, డి ఈ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కోడూరులో విద్యార్థులకు

# కిట్స్ అందించిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్



**కోడూరు, జూన్26 (ఆంధ్రపత్రిక):** కోడూరు మండలం చామర్తి ప్రకాష్ య ప్రభుత్వ ఉన్నత జిల్లా పరిషత్త హై స్కూల్ ప్లస్, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే సమాజాన్ని అధ్యయనం చేసే అవకాశం ఉన్నదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ వివరించారు. కోడూరులో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీలిచేసారు. ఉన్నత స్థాయి నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ బిడ్డలను చేర్చాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. బుధవారం కోడూరు స్వతంత్రపురం జడ్పీ హైస్కూలులో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ విద్యతోనే గుర్తింపు, గౌరవం లభిస్తుంద న్నారు. అణగారిన వర్గాలపై పూర్వం కొనసాగిన అణచివేతను ఎదుర్కొని ప్రపంచ మేధావి అనే స్థాయిలో విద్య అభ్యసించి భారత రాజ్యాంగ నిర్మాతగా ఖ్యాతి గడించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ స్కూళ్లలో చదువుకునే పిల్లలు నూతిలో కప్పల్లా మాత్రమే ఉండగలరని, కానీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లు మాత్రం సమాజాన్ని అధ్యయనం చేసే సామర్థ్యం పొందుతార న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు స్వేచ్ఛగా చదువుకుంటూ సమాజం గురించి తెలుసుకునే అవకాశం, సమాజంలోని అంతరాలు తెలుసుకుని వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకునే అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుంద న్నారు. పాఠ్య పుస్తకాలను మాత్రమే కాకుండా సమాజాన్ని చదివే అవకాశం, సమాజంలో స్థితిగతులు తెలుసుకునే అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందన్నారు. చదువుతో పాటు లోకజ్ఞానం నేర్చుకుని విద్యార్థులు పరిపూ ర్ణమైన జ్ఞానవంతులుగా తయారయ్యేందుకు ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ వేదికలుగా నిలుస్తాయన్నారు. దేశానికి సేవ చేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికా రులు అంతా తమ మాతృభాషలో చదువుకున్న వారేనని తెలిపారు. విద్యార్థు లు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పాటు మంచి నడవడిక కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యావంతులై ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా ప్రవేశం ర్యాలీని బుద్ధప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ గారి తనయుడు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. అనంతరం కోడూరులో నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు.

## పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను
# విద్యా శాఖలో విలీనం చేయండి

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల సంఘం



**మైలవరం, జూన్ 26(ఆంధ్రపత్రిక):** పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను విద్యా శాఖలో విలీనం చేయాలని సర్వ శిక్ష అభియాన్ పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల సంఘం బుధవారం నాడు విజయవాడలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి మార్గం చూపాలని విజ్ఞప్తి చేశారు. అందుకు నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. యూనిట్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షురాలు సైకం శివకుమారిరెడ్డి, కృష్ణాజిల్లా యూనిట్ టీం ప్రెసిడెంట్ విజయశ్రీ, ఎన్టీఆర్ జిల్లా యూనిట్ టీం ప్రెసిడెంట్ నిశ్శంకర గాయత్రి అరుణ మిగతా పిటిఐ సభ్యులు నారా లోకేష్ ను కలిసిన వారిలో ఉన్నారు.

మీరంతా సమస్యలను లోకేష్‌కి వివరిం చారు. విద్యా హక్కు చట్టంలో భాగంగా వృత్తి విద్యా కోర్సులు ఉండా లని, వాటి నిర్వహణ సమగ్ర శిక్ష ద్వారా 2012 లో పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లుగా నియమింపబడి వివిధ ఉన్నత పాఠశాలలలో పనిచే స్తున్న వారిని సర్వీస్ ఆధారంగా పాఠశాల విద్యా శాఖలో విలీనం (రెగ్యులర్) చేయమని కోరారు. ప్రస్తుతం విద్యా శాఖలో రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయులు పనిచేస్తునందువలన తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వేతనాలు ఇంకా జమ కాలేదని మంత్రికి తెలపగా సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పై సమస్యలపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించినందుకు యూనిట్ టీం తరపున కృతజ్ఞతలు తెలియ జేశారు. పోరాటాల ద్వారానే ఏ సమస్య అయినా పరిష్కరించు కోగలం అని సంఘ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## విద్యలో రాణించి
# ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** చదువులో గొప్పగా రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం ఉదయం ఆయన స్థానిక చిలకలపూడి పాండురంగ నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు విద్య సంబంధిత కిట్లను ఉచితంగా అందించారు. 750 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, బెల్ట్, నోట్ బుక్స్, నిఘంటువు, బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక మొత్తంలో నిధులను వెచ్చిస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును తెచ్చిన తెలుగు వ్యక్తి మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల వంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. నాణ్యమైన విద్యను అందించటం ద్వారానే మంచి సమాజ నిర్మాణం సాధ్యమని, ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. మంత్రి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ పాఠశాలకు కావలసిన అవసరాలను అడగ్గా, అదనపు తరగతి గదులు, బెంచీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల మరమ్మతులు, ఆడుకోవటానికి ఆట స్థలం కావాలని విద్యార్థులు తెలిపారు. అందుకు రవీంద్ర స్పందిస్తూ త్వరలో వీటన్నిటిని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీసి అందుకు ఉపయోగిస్తున్న బియ్యం నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. కూరలు ఎలా ఉంటున్నాయి? మెనూ ప్రకారం గుడ్లను అందిస్తున్నది, లేనిది ప్రత్యక్షంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ, జిల్లా విద్య శాఖ అధికారిణి తాహెర సుల్తానా, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మోటమర్రి బాబా ప్రసాద్, ఎంఈఓ దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు యు .వి కృష్ణమూర్తి, స్థానిక నాయకులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా
# కాగిత కృష్ణ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు



**బంటుమిల్లి, జూన్26 (ఆంధ్రపత్రిక):** పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ 42 పుట్టినరోజు సందర్భంగా బుధవారం నాడు నాగేశ్వరావుపేటలోని తమ స్వగృహమందు టిడిపి జనసేన బిజెపి నాయకుల, కార్యకర్తల నడుమ కాగిత పుట్టినరోజు వేడుకలు ఆనందోత్సాహాల నడుమ జరిగింది. ఈ సందర్భంగా పెందురు టిడిపి నాయకులు 42 కేజీల భారీ కేకును ప్రత్యేకంగా తయారు చేయించి కాగిత కృష్ణ ప్రసాద్‌తో కేక్ కటింగ్ చేయించడం జరిగింది. కాగిత పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన నాలుగు మండలాల అభిమానులు నాయకుల రాకతో నాగేశ్వరావు పేట గ్రామం కిక్కిరిచి పోయింది. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి వీరబాబు, గాజుల నాగబాబు, వెంట్రపాటి చిన్న, బోయిన ప్రసాద్, వన్నెంరెడ్డి కొండ, మారు బోయిన శ్యామ్, సన్నాల ప్రసాద్, సింగంశెట్టి శ్రీను, బొర్రా కాశి మరియు టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని కాగిత కృష్ణ ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం..



**విజయవాడ,జూన్ 26(ఆంధ్రపత్రిక):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని నూతన ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులు సంపూర్ణంగా సహకరిస్తే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా వేగవంతమైన అభివృద్ధి సాధిస్తారని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రి పదవి చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్, అసోసియేషన్ సభ్యులతో కలిసి బుధవారం మంత్రి నివాస గృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రం ప్రస్తుతం ఒక ఆర్థిక అష్టదిగ్బంధన పరిస్థితుల్లో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల నుంచి వేగవంతమైన, పారదర్శక ఫలితాలు రావాలంటే ఉద్యోగులందరూ తమ శక్తి మేరకు విధుల నిర్వహణతో పాటు ఇతర అంశాలలో కూడా సహకరించాలన్నారు. ఇది ఉద్యోగులకు మేలు చేసే ప్రభుత్వమనే నమ్మకంతో గెలిపించిన ఉద్యోగుల సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వంలో మీరు కోల్పోయిన హక్కులను పునరుద్ధరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అతి త్వరలోనే ఉద్యోగ సంఘాలకు శుభవార్తను చెప్పబోతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇటువంటి ప్రభుత్వానికి ఉద్యోగుల సేవలు ఎంతో కీలకమని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రతిసారి స్నేహపూర్వకంగానే వ్యవహరించిందని పేర్కొన్నారు. అటువంటి పరిస్థితులే రానున్న రోజుల్లో కూడా ఉంటాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వానికి ఎంతో నమ్మకం, గౌరవం ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ఉద్యోగ సంఘాలకు ఎటువంటి అవసరం వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. రాష్ట్రంలో కుంటుపడిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా నిర్వహించడం కోసం ఉద్యోగులందరూ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తే రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలందరూ ఉపాధి, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతుల కల్పన వంటి కీలక అంశాలలో గణనీయమైన అభివృద్ధిని చూడబోతారని చెప్పారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారన్నారు. ఒకవైపు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ మరోవైపు రాష్ట్రాన్ని సామాజికంగా, పారిశ్రామికంగా, ఆర్థికంగా ప్రగతి బాటలో పయనించేలా చేసి దేశంలో అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు సమష్టి కృషి అవసరమని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా ఎన్జీవో నేతలు మహమ్మద్ ఇక్బాల్, పి. రమేష్, వి. సతీష్, రామకృష్ణ, ఎం రాజబాబు, దిలీప్, శివలీ ల, నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, షేక్ నజీరుద్దీన్, వేమూరి ప్రసాద్ , పి. మధుసూదన రావు, సత్యనారాయణ రెడ్డి, ఎన్టీఆర్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు అక్కిరాజు,నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధి, పి సాయిరాం పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ సాంబశివరావు,తదితరులతోపాటు ఏపీ ఎన్జీజీవో జేఏసీలో భాగమైన నాయకులు ఉన్నారు.

## తులసి సీడ్స్ బాధిత
# రైతులకు న్యాయం చెయ్యండి



**నూజివీడు,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడని విజయవాడలో వారి నివాసంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు మరియు నూజివీడు నియోజకవర్గ రైతులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రికి 2009 వ సంవత్సరంలో తులసి సీడ్స్ పత్తి కంపెనీ వారు రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోలు చేసి చెల్లింపులు సరిగా చేయలేదని దాని వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని కంపెనీ యాజమాన్యంతో చర్చించి రైతులకు న్యాయం చేయాలని కోరారు, మా నూజీవీడు నియోజకవర్గంలో విత్తన పత్తి మరియు విత్తన మొక్కజొన్న పంటలను రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం వారికి బ్యాంకుల ద్వారా సేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి లోన్ సౌకర్యం మరియు కంపెనీల ద్వారా ఇన్సూరెన్స్ సౌకర్యం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ భేటీ లో రైతులు అక్కినేని చందు , కాజ రాంబాబు, పిన్నిబొయిన చింతరావు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## కాగిత కృష్ణ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా
# స్కూల్లో స్వీట్లు పంపిణీ



**బంటుమిల్లి, జూన్26 (ఆంధ్రపత్రిక):** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పుట్టినరోజుని పురస్కరించుకుని అర్తమురు స్కూల్లో పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసి కృష్ణ ప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం నాయకులు బొర్రా కాశి మరియు అర్తమురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు.

## మాదకద్రవ్య నిర్మూలనపై
# అవగాహన ప్రతిజ్ఞ



**ఆగిరిపల్లి, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లిలో ప్రపంచ మాదకద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో టి శ్యామ్యూల్ అధ్యక్షతన మాదకద్రవ్య నిర్మూలన పై తన కార్యాలయములోని అధికారులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి పౌరుడు మాదకద్రవ్య నిర్మూలనలో పాల్గొంటా ప్రతిజ్ఞ చేయాలని, మాదక ద్రవ్యాల సరఫరా చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ వీటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఎంపీడీవో శ్యాముల్ అధ్యక్షతన ఈరోజు రాబోయే వర్షాకాల సీజన్ అవడం చేత డయేరియా (జ్వరాల) నిర్మూలన పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ జ్యోత్స్న పాల్గొని మండల స్థాయి అధికారుల అందరికి అవగాహన కల్పిస్తూ మండలము లోని అన్ని గ్రామాల వాటర్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచడం, అన్ని గ్రామాలలో వీధుల యందు బ్లీచింగ్ చెల్లించడం, డ్రైనేజీలు పూడిగ తీయించడం, జ్వరాలపై ఇంటింటి సర్వే చేయించడం మొదలగు వాటిపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఈవోపీహెచ్ఎస్, ఈవోఆర్పి, ఎంపీ హెచ్ ఎల్, సూపర్వైజర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వాడ వాడలా కాగిత కృష్ణ ప్రసాద్
# పుట్టినరోజు వేడుకలు



**బంటుమిల్లి జూన్26 (ఆంధ్రపత్రిక):** పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ 42వ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలు వాడవాడల సంబరాలు చేసుకున్నారు. నాలుగు మండలాలలోని నాయకులు వారి వారి పరిధిలోని హాస్పిటల్స్ లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఊరూరా పెద్ద పెద్ద బ్యానర్లు పెట్టి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుతూ యువత ఆనందోత్సవాల నడుమ కాగిత కృష్ణ ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు అంగరంగ వైభవంగా ఆకాశాన్ని అంటే ఇలా చేశారు. కొన్నిచోట్ల పులిహార ప్యాకెట్లు పంపిణీ చేయగా కొన్నిచోట్ల విందు భోజనాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జోగి రవీంద్ర మరియు బిజెపి జిల్లా కార్యదర్శి మురాల వెంకటేశ్వరరావు పెదతుమ్మిడి అంగన్వాడి స్కూల్ నందు పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ చేసి పుస్తకాలు స్వీట్స్ పంపిణీ చేశారు. అంగన్వాడి విద్యార్థులతో కృష్ణ ప్రసాద్ కి శుభాకాంక్షలు చెప్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## నేడు బడికి పోదాం కార్యక్రమం నిర్వహించిన
# గుమ్మనంపాడు ప్రాథమిక పాఠశాల



**గుమ్మనంపాడు,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుమ్మనంపాడు నందు గ్రామ పెద్దలు ఆరికట్ల. వాసుదేవ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులుకే రమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు "స్టూడెంట్ కిట్స్" "(బుక్స్,బ్యాగ్స్) అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి పాఠశాల యొక్క గొప్పతనం, పాఠశాలకు కావలసిన వసతులు మొదలైన అంశాల గురించి, విద్యార్థుల చదువు గురించి, ఉపాధ్యాయుల సమస్యల గురించి మాట్లాడడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రమాదేవి మాట్లాడుతూ పాఠశాల యొక్క రోల్ పెంచడంలో గ్రామస్తులు సహకారం కూడా కావాలని, పాఠశాలలో తెలుగు,హిందీ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## జూనియర్ ఇంటర్ బెటర్మెంట్
# పరీక్షలలో మెరుగైన ఫలితాలు

**మైలవరం, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** జూనియర్ ఇంటర్మీడియట్ బెటర్మెంట్ పరీక్షలలో మైలవరం శ్రీ రాజా ఎస్ వి ఆర్ జి నరసింహారావు జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎస్వీఎన్ నివృత్తరావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం జూనియర్ ఇంటర్ బెటర్మెంట్ పరీక్షల ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఫలితాలలో కళాశాలకు చెందిన జొరిగే మహేష్ ఎంపీసీలో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా గంపలగూడెం మండలం వినగడప గ్రామానికి చెందిన విద్యార్థి బి ఉమా మహేశ్వర నాయక్ ఎంపీసీలో 470 మార్కులకు గాను 446 మార్కులు సాధించినట్లు ఆయన వెల్లడించారు. వీరిని కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

## శ్రీనిధి రుణాలు ఆన్లైన్ చెల్లింపులపై
# అవగాహన కార్యక్రమం

**ఆగిరిపల్లి, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలంలోని మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో ఎంఎంఎస్ రివ్యూ మీటింగ్ ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ రివ్యూ మీటింగ్‌లో వి ఒ ల పనితీరు గురించి మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వి ఒ మీటింగ్ లు ప్రతి నెలా రెండు మీటింగ్ లు సక్రమంగా జరిగేలా సీసీలు చూడాలని,అలాగే ఎస్ హెచ్ జి సభ్యులు బ్యాంక్ ఋణాలు బ్యాంక్ క్యాష్ కౌంటర్ లో మాత్రమే చెల్లించేలా చూడాలని అలాగే ప్రతి నెలా లావాదేవీలు బ్యాంక్ పాస్ బుక్ లో ప్రింట్ చేపించుకునేలా చూసుకోవాలి. అలాగే ఈ రివ్యూ కార్యక్రమంలో స్త్రీనిధి ఋణాలను గురించి మాట్లాడుతూ స్త్రీనిది ఋణాలను ఆన్లైన్ లో చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీని వల్ల సభ్యులు చెల్లించిన స్త్రీనిధి డబ్బులు నేరుగా సంఘానికి జమ కావడం జరుగుతుందని విషయంలో వివో ప్రెసిడెంట్‌లు సబ్యులకు స్త్రీనిధి ఆన్లైన్ చెల్లింపు లపై అవగాహన కల్పించాలని, అర్హత ఉన్న ప్రతి సభ్యురాలుకు స్త్రీనిధి లోను ఇప్పించాలని, స్త్రీనిది ఋణాల రికవరీలో అగిరిపల్లి మండలం జిల్లా ఫస్ట్ అనిఅర్హత ఉన్న ప్రతి సంఘానికి బాంక్ రుణాలు ఇప్పించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎమ్మెస్ అధ్యక్షురాలు కె.శిరీషా, ఓబి సభ్యులు ఆర్.సమ్మక్క, ఎస్.కె. వహిదా, ఖజాభి, స్త్రీనిధి మేనేజర్ గోపినాద్, సీసీలు వెంకటరత్నం, లక్ష్మీ, అరుణకుమారి, భాగ్యలక్ష్మి, సిబ్బంది రాంబాబు, రజిత, అన్ని గ్రామాల వివో ప్రెసిడెంట్ లు, తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

నిబంధలనకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నారంటూ నోటీసులు జారీ చేసారు. దీనిపై వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. కేసు విచారణ చేసిన రాష్ట్ర హైకోర్టు ఈ వ్యవహారంపైన మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. కార్యాలయాల వివాదం రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వైసీపీ ప్రభుత్వంలో నాటి పాలకులకు మద్దతుగా పని చేసిన అధికారులను బదిలీ చేసింది. గత ప్రభుత్వ పథకాల పేర్లను మార్పు చేసింది. ఇదే సమయంలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తమ పార్టీ కార్యాలయాల కోసం అధికార దుర్వినియోగం చేసిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగా సీఆర్డీఏ పరిధి లో ప్రభుత్వం స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మాణం చేస్తున్నారంటూ ఆ భవనం అధికారులు కూల్చివేయటం రాజకీయంగా కలకలం రేపింది. హైకోర్టులో పిటీషన్ ఇక, రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పెద్ద ఎత్తున పార్టీ కార్యలయాలను భారీ భవనాలుగా నియమించటంపైన టీడీపీ టార్గెట్ చేసింది. దీంతో..రాష్ట్రంలో వైసీపీ కార్యాలయాల కూల్చివేయబోతున్నారంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ నేతలు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. కార్యాలయాల కూల్చివేతకు రంగం సిద్దమైందని వైసీపీ పేర్కొంది. అయితే తాను ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తీసుకున్న తర్వాత కోర్టుకు సమాచారం ఇస్తానంటూ ప్రభుత్వం తరుపున హాజరైన న్యాయవాది కోర్టుకు తెలిపారు. స్టేటస్ కో ఉత్తర్వులు దీని పైన ప్రభుత్వం తరుపు న్యాయవాదులు స్పందించారు. తాము ఇప్పటికిప్పుడు కూల్చివేయబోవడం లేదని ప్రభుత్వ లాయర్ కోర్టుకు తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మించడంతో నోటీసులు మాత్రమే ఇచ్చామని తెలిపారు. దీంతో కేసు విచారణ గురువారంకి వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు ప్రకటించింది. అప్పటివరకు యథాతథ స్థితిని పాటించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి వాదనలు విన్న తరువాత న్యాయస్థానం ఈ భవనాల నిర్మాణాల పైన తుది తీర్పు వెల్లడించే అవకాశం ఉంది.

# జగన్‌కు రూల్స్ తెలియవా..

**అమరావతి,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హోదా తాము కాదని ప్రజలే ఇవ్వలేదని శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలంటూ రాసిన లేఖపై స్పందించారు. జగన్‌మోహన్ రెడ్డి తప్పుడు సమాచారంతో లేఖలు రాశా రని ఆయన రూల్ బుక్ చదవాలని సూచించారు. ఆయన చదవకపోతే మనుషుల్ని పెట్టి చదివించు కోవా లన్నారు. లేఖ రాసిన సలహాదారుడ్ని కూడా మార్చుకోవాలని అందులో అన్నీ తప్పులే ఉన్నాయన్నారు. గతంలో పదిశాతం ఎమ్మెల్యేలు లేక పోయినా పి జనార్ధన్ రెడ్డిని ప్రతిపక్షనేతగా గుర్తించారంటూ లేఖలో రాశారని.. తెలియకపోతే తెలుసుకోవాలన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ పక్ష నేత మాత్రమేనన్నారు. ప్రధాన ప్రతి పక్షహోదా ఇవ్వలేదన్నారు. లోక్‌సభలో పి ఉపేంద్రను ప్రతిపక్షనేతగా గుర్తించారని జగన్ చెప్ప డం కూడా తప్పేనన్నారు. సభలో కోరానికి తగ్గ బలం ఉంటేనే ప్రతిపక్ష నేత హోదా ఇస్తారని పయ్యావుల స్పష్టం చేశారు. వైసీపీ పక్ష నేతగా ప్రతి పక్షంగా జగన్ ఉంటారని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తింపు మాత్రం ఉండదన్నారు. ప్రధాన ప్రతి పక్ష నేతకు కేబినెట్ హోదా ఉంటుందని ఆ హోదా కోసమే జగన్ లేఖలు రాస్తున్నారని పయ్యావుల విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు సలహా దారులను పెట్టుకోని నీకు ఈ గతి పట్టింది జగన్.. మళ్లీ అదే సలహాదారులతో స్పీకర్‌కు లేఖ రాసినట్లు ఉన్నావు.. ఇలాగే ఉంటే నీ రాజకీయం ఇంకా దారుణంగా ఉంటుందని సలహా ఇచ్చారు. సఎం తర్వాత ప్రతిపక్షనేత ప్రమాణ స్వీకారం చేయాలని అన్న జగన్‌కు అసలు సభ నియమాలు తెలుసా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదాలో ఉండేందుకు కనీస మెజార్టీ ఎమ్మెల్యేలు కూడా లేని వైసీపీ.. ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ఎలా అడుగుతుందని ప్రశ్నించారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం..

(మొదటిపేజీ తరువాయి)

వేస్తోంది. బంగాళా ఖాతం పశ్చిమ- మధ్య వాయవ్య దిశలో దక్షిణ ఒడిశా తీరం వెంబడి ఈ అల్పపీడనం ఏర్పడొచ్చు. దీని ప్రభావంతో ఈ నెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడటానికి అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదవుతుంది. హైదరాబాద్ తోపాటు తెలంగాణ జిల్లాలో వర్షాల అలర్ట్ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారా మరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది.అల్పపీడన ప్రభావంతో ఈ రాత్రికే శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో చెదురు మదురు వర్షాలు పడొచ్చని వాతావరణం కేంద్రం అభిప్రాయపడింది. క్రమంగా అవి ఉధృత రూపాన్ని ధరిస్తాయని, ఈ నెల 29వ తేదీ వరకు చెప్పు కోదగ్గ స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది. కొద్దిరోజులుగా నైరుతి రుతుపవనాలు మందగించిన విషయం తెలిసిందే. చురుకుగా కదులుతాయని, రాష్ట్రమంతటా విస్తరిస్తాయని మొదట్లో అంచనా వేశారు గానీ అది సాధ్యపడలేదు. సముద్ర ఉపరితలం మీదుగా వ్యతిరేక దిశలో వీస్తోన్న బలమైన గాలుల వల్ల అవి కదలట్లేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. నైరుతి రుతుపవనాల వల్ల సంభవించిన లోటు వర్షాన్ని అల్పపీడనం భర్తీ చేయొచ్చని అంచనా వేస్తోన్నారు.

# తొందరపడి పార్టీ మారకండి

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలకు హితబోధ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరడంతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ తరుణంలో కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో వరసు భేటీ అవుతున్నారు. నిన్న పలువురు ఎమ్మెల్యలతో కేసీఆర్ మంతనాలు జరపగా.. ఇవాళ హరీశ్ రావు, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, సుధీర్ రెడ్డి,బండారి లక్ష్మారెడ్డిలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మారుతున్న నేతల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తొందరపడొద్దని ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది. కాగా మంగళవారం ఎర్రవల్లిలోని ఫాంహౌజ్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డిలు హాజరైన విషయం తెలిసిందే.

# విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయండి

**న్యూఢిల్లీ,జూన్ 26 :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అంశంపై కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖమంత్రి కుమారస్వామిని దిల్లీలో బుధవారం ఏపీ భాజపా ఎంపీలు కలిశారు. రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి నేతృత్వంలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్‌లు.. కుమారస్వామితో సమావేశమై చర్చించారు. విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని కోరుతూ ఈ సందర్భంగా వినతిపత్రం సమర్పించారు. స్టీల్ ప్లాంట్‌ను లాభాలబాట పట్టించే అంశాలపై చర్చించారు. అందుకు సంబంధించిన ప్రణాళికను కేంద్ర మంత్రికి వివరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వ వైభవం తేవాలని కోరారు. భాజపా ఎంపీలు చెప్పిన అంశాలపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి.. మరోసారి సమావేశమవుదామని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన ప్రజాదర్బారు మంగళగిరితో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేశు నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ఎవరూ ఆధైర్యపడవద్దని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందిని ఆదేశించారు.మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులు నారా లోకేశ్ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3 వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీనిని రూ. 5వేల నుంచి రూ.10వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబె ట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వడం లేదని తెలిపారు. అందుకయ్యే గ్యాస్ కూడా తమ జీతం డబ్బుల నుంచే ఖర్చు పెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందడం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం. అందిస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు.

# ప్రజ్వల్ రేవణ్ణకు చుక్కెదురు

(మొదటిపేజీ తరువాయి)

పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో ప్రజ్వల్, ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ నిందితులుగా ఉన్నారు. లైంగిక నేరాల కేసులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) కస్టడీలో ప్రస్తుతం ప్రజ్వల్ ఉన్నారు.ప్రజ్వల్ రేవణ్ణ ప్రమేయం ఉన్నట్టు చెబుతున్న లైంగిక దాడుల వీడియోలు 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు వెలుగులోకి రావడం ఒక్కసారిగా సంచలనమైంది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం 'సిట్'ను ఏర్పాటు చేయగా, అప్పటికే జర్మనీ పారిపోయిన ప్రజ్వల్ సిట్ చర్యలతో దిగొచ్చారు. సిట్ విజ్ఞప్తితో బ్లూ కార్నర్ నోటీసును ఇంటర్‌పోల్ జారీ చేసింది. ఈ క్రమలో మే 31న విచారణ కోసం జర్మనీ నుంచి తిరిగొచ్చిన ప్రజ్వల్‌ను సిట్ అదుపులోనికి తీసుకుంది.

# ఎమర్జెన్సీ ఓ చీకటి అధ్యాయం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్డీయే ఎంపీలు బల పరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరఫున కె.సురేశ్ పేరును శివసేన (యుబిటి) ఎంపీ అరవింద్ సావం త్ తీర్మానం చేశారు. దీన్ని పలువురు విపక్ష ఎంపీలు బలపర్చారు. అనంతరం స్పీకర్ పదవికి ఎన్నిక చేపట్టారు. మూజువాణీ ఓటుతో చేపట్టిన ఈ ఎన్నిక పక్రియలో ఓం బిర్లా విజేతగా నిలిచారు. స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. అనంతరం ఓంబిర్లాను మోదీ, రాహుల్, కిరణ్ రిజుజు సాదరంగా సభాపతి స్థానం వద్దకు తీసుకెళ్లి స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. స్పీకర్ పదవికి ఈ సారి ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు ప్రతిపక్షాలతో జరిపిన చర్చలు ఫలించలేదు. డిప్యూటీ స్పీకర్ పదవిని ఇవ్వాలన్న షరతుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో స్పీకర్ స్థానానికి విపక్ష ఇండియా కూటమి అభ్యర్థిని నిలిపింది. ఇండియా కూటమి తరఫున సీనియర్ ఎంపీ కొడికున్నిల్ సురేశ్ బరిలో నిలిచారు. దీంతో గత 50 ఏండ్లలో తొలిసారిగా, స్వతంత్ర భారత చరిత్రలో మూడోసారి లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. ఈ క్రమంలో 18వ లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. బుధవారం లోక్‌సభలో జరిగిన ఎన్నిక పక్రియలో ఇండియా కూటమి అభ్యర్థిపై మూజువాణి ఓటుతో విజయం సాధించారు. ఓం బిర్లా కోటా-బుంది లోక్‌సభ స్థానం నుంచి మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మోదీ 2.0 ప్రభుత్వంలో లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసారి కూడా ఉన్‌డిఎ ఆయనను లోక్‌సభ స్పీకర్ అభ్యర్థిగా ప్రకటించింది. ఇతర పార్టీలు కూడా బయటి నుండి ఓం బిర్లాకు మద్దతు పలికారు. దీంతో ఓం బిర్లా రెండవసారి లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు.లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండోసారి ఎన్నికైన ఓం బిర్లా సభలో చేసిన తొలి ప్రసంగం



సందర్భంగా ఆయన 'ఎమర్జెన్సీ అంశాన్ని ప్రస్తావించారు. అత్యయిక స్థితి నాటి విషాదాన్ని గుర్తుచేసుకుంటూ సభలో మౌనం పాటించారు. అయితే, స్పీకర్ ప్రసంగంపై కాంగ్రెస్ సహా విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. సభాపతిగా ఎన్నికైన ఓం బిర్లాకు ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా సభ్యులు అభినందనలు తెలిపారు. అనంతరం ఓం బిర్లా 'ఎమర్జెన్సీ'పై తీసుకొచ్చిన తీర్మానాన్ని చదవి వినిపించారు. 1975 జూన్ 25 మన దేశ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. ఆ రోజున అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని విధించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు. ప్రపంచంలోనే మనం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు సాధించాం. ఆ ప్రజాస్వామ్య విలువలు, చర్చలు దేశాన్ని ముందుకు నడిపిస్తాయి. కానీ, నాటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతృత్వాన్ని అమలు చేశారు. ప్రజాస్వామ్య సూత్రాలు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను అణగదొక్కారు. ప్రతిపక్ష నేతలను జైల్లో పెట్టారు. మీడియాపై ఆంక్షలు విధించారు. యావత్ దేశం కారాగారంగా మారిపోయిందని స్పీకర్ గుర్తుచేశారు. నాటి ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించడాన్ని ఈ సభ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య రక్షణ కోసం అత్యయిక స్థితిని ఎదిరించిన వారిని తాము అభినందిస్తు న్నామని ఓం బిర్లా అన్నారు. అనంతరం నాటి చీకటి రోజులకు నివాళిగా సభలో ఒక నిమిషం పాటు మౌనం పాటిద్దామని సభ్యులను కోరారు. అనంతరం సభను గురువారానికి వాయిదా వేశారు. అయితే, స్పీకర్ మాట్లాడుతున్న సమయంలో కాంగ్రెస్ సహా విపక్ష నేతలు నిరసన వ్యక్తం చేశారు. స్పీకర్ ప్రసంగంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీని స్పీకర్ తీవ్రంగా ఖండించినందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రజాస్వామ్యం గొంతు నొక్కి అప్పటి ప్రభుత్వం సాగించిన అన్యాయాలను ఆయన ఎత్తిచూపారు. దాదాపు 50 ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితిని విధించారు. దాని గురించి నేటి తరం తెలుసుకోవడం చాలా ముఖ్యం. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి.. ప్రజాభిప్రాయాన్ని అణచివేసి, సంస్థలు నాశనం చేసినప్పుడు సమాజం ఎలా ఉంటుందో చెప్పేందుకు నాటి రోజులే సరైన ఉదాహరణ.

# ప్రశాంతమైన వాతావరణం రావాలి..

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. అధికారులు ఫిజికల్...వర్చ్యువల్ పని విధానాలకు సిద్దపడాలి అని అన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్ లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పాను అన్నారు. అధికారుల కూడా ఫాస్ట్ గా రియాక్ట్ అవ్వాలి...ఎఫెక్టివ్ గా కార్యక్రమాలు ఉండాలి అని సిఎం సూచించారు. కుప్పం అతిధి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. సమీక్షంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయండి...రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. గత 5 ఏళ్లు అధికారులు మనసు చంపుకుని పనిచేశారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారు. నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. నా పైనా హత్యాయత్నం కేసు పెట్టారు. 2019 వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు...కానీ గత 5 ఏళ్లలో అక్రమ కేసులు అనేకం పెట్టారు. ప్రభుత్వ వ్యవస్థలు నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డాను. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. "నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురుతున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్ధం చేయండి.వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలి. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తాం.ప్రైవేటు,ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తాం అని అన్నారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడం పై దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని.....నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలి అని అధికారులకు, సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

# సిబిఐ అదుపులో కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

సిబిఐ అరెస్ట్ చేసింది.ఆయన అరెస్ట్‌కు కోర్టు బుధవారం అనుమతించడంతో రౌస్ అవెన్యూ కోర్టు లోనే సీబీఐ అదుపు లోకి తీసుకుంది. అనంతరం న్యాయమూర్తి అమితాబ్ రావత్ ఎదుట హాజరుపరిచిన అధికారులు ఐదు రోజుల కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే కేసులో ట్రయల్ కోర్టు గత గురువారం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయగా, దీనిపై ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. దిగువ న్యాయస్థానం తమ వాదనలకు తగినంత సమయం ఇవ్వలేదని ఆరోపించింది. దీంతో ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఈడీ సమర్పించిన ఆధారాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమైందని, బెయిల్ మంజూరులో నిర్ణయం తీసుకునేటప్పుడు సమగ్ర పరిశీలన చేయలేదని ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. అయితే హైకోర్టు నిర్ణయం వెలువడిన తరువాత దీనిపై విచారణ చేపడతామని స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు వెలువడడంతో బుధవారం దీనిపై విచారణ చేపట్టింది.అయితే ఈ పిటిషన్‌ను తాజాగా కేజ్రీవాల్ తరఫున న్యాయవాదులు వెనక్కు తీసుకున్నారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని కేజ్రీవాల్ కోరగా, అందుకు జస్టిస్ మనోజ్‌మిశ్రా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ద్విసభ్య ధర్మాసనం అనుమతించింది. హైకోర్టు పూర్తిస్థాయి ఉత్తర్వులు, సిబిఐ అరెస్ట్ వంటి పరిణామాల నేపథ్యంలో సమగ్ర పిటిషన్ దాఖలు చేస్తామని కేజ్రీవాల్ తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానానికి తెలిపారు. అయితే కేజ్రీవాల్ అరెస్ట్‌కు సీబీఐకి కోర్టు అనుమతివ్వడంపై ఆయన తరఫు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడిన చర్యగా వ్యాఖ్యానించారు. ఇప్పటికే కేజ్రీవాల్‌ను 9 గంటల పాటు ఏప్రిల్‌లో సిబిఐ ప్రశ్నించిందని, ఆయన తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి అన్నారు. ఈ కేసు ఆగస్టు2022 నుంచి పెండింగ్‌లో ఉంది.. నన్ను సాక్షిగా పిలిచారు.. నేను హాజరయ్యాను. తొమ్మిది గంటల పాటు విచారణ జరిగింది. అప్పటి నుంచి ఒక్క నోటీస్ కూడా సిబిఐ నుంచి రాలేదు. సాక్షి నుంచి నిందితుడిగా ఎలా మారారు. ఇది చాలా దారుణం అని మండిపడ్డారు. తన వాదన వినిపిస్తూ కేజ్రీవాల్ దురుద్దేశంతో కూడిన అనవసర అరోపణలు చేస్తున్నారని సిబిఐ పేర్కొంది.

# నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెడదాం

(మొదటిపేజీ తరువాయి)

కలిసికట్టుగా పని చేద్దామని సూచించారు. అయితే ఉద్యోగులు సహకరిస్తేనే ఇది సాధ్యమని అన్నారు. ఉద్యోగులను చిన్నచూపు చూడనని.. వారిని తన కుటుంబ సభ్యులుగా పరిగణిస్తానని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో సమావేశం అయ్యారు. ఉద్యోగుల సమస్యలు ఆసాంతం వింటూ... వాటిని నోట్ చేసుకున్నారు. అనంతరం పవన్ మాట్లాడుతూ.. మస్యలను వినేందుకు, వాటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సమస్యలను చెప్పడమే కాదు... ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గం సూచించాలని ఉద్యోగులతో అన్నారు. భారత దేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దామని పిలుపిచ్చారు. దీనికి తాను కంకణబద్ధుడినై పని చేస్తానన్నారు. తన ఒక్కడి వల్లనే ఈ మహా క్రతువు పూర్తి కాదని, ఉద్యోగుల సహకారం, సూచనలు చాలా అవసరమని.. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషిస్తారని బలంగా విశ్వసిస్తున్నానని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. నరసరావుపేటలోని మాజీ మంత్రి అనీల్ కుమార్ యాదవ్ ఇంట్లో ఉన్న పిన్నెల్లిని అదుపులోకి తీసుకుని.. పల్నాడు ఎస్పీ ఆఫీసుకు తరలించారు. ఈవీఎం ధ్వంసంతోపాటు పలు హత్యాయత్నం కేసుల్లో నిందితుడిగా ఉన్న పిన్నెల్లి.. ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టులో నాలుగు పిటీషన్లు దాఖలు చేశారు. ఈ పిటీషన్లపై విచారణ చేసిన హైకోర్టు.. బుధవారం ముందస్తు బెయిల్ పిటీషన్లను కొట్టివేసింది. దీంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేసి ఎస్పీ ఆఫీసుకు తర లించారు. మొన్నటి ఎన్నికల అనంతరం ఏపీలో చెలరేగిన అల్లర్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో అల్లర్లు రావణకాష్టాన్ని తలపించాయి. మాచర్లలో టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య పోలింగ్ రోజు మొదలైన ఘర్షణలు పోలింగ్ అనంతరం కూడా కొనసాగాయి. ఈ అల్లర్లను సీరియస్ గా తీసుకున్న ఎన్నికల సంఘం ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించింది. ఈ ఘర్షణల్లో వైసీపీ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పలు కేసులు నమోదవ్వగా కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇంతకాలం ముందస్తు బెయిల్‌పై ఆయన మరింత కాలం పొడగించాలంటూ దాఖలు చేసిన పిటిషన్లను ఏపీ హైకోర్టు తోసిపుచ్చడంతో పోలీసులు రంగంలోకి దిగారు. అరెస్ట్ చేసిన ఎస్పీ కార్యాలయానికి తరలించారు. అసెంబ్లీ పోలింగ్ మరుసటి రోజు చోటు చేసుకున్న హింసాత్మక సంఘటనలకు సంబంధించి మాచెర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మొత్తం 14కేసులు నమోదయ్యాయి. ఇందులో మూడు హత్యాయత్నం కేసులున్నాయి. రెంటచింతల మండలం పాల్వాయి గేట్ గ్రామంలో ఈవీఎం ధ్వంసం ఘటన ప్రధానంగా ఉంది. కాగా ఈ కేసుల్లో నిందితుడిగా ఉన్న పిన్నెల్లి సోద రుడు వెంకట రామిరెడ్డి అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. అయితే పోలీసులు అతడిని ఎందుకు అరెస్ట్ చేయలేకపోయారని టీడీపీ ప్రశ్నిస్తోంది. పోలీసు శాఖలో కొంతమంది దిగువ స్థాయి అధికారులు ఇస్తున్న లీకులతోనే వెంకట రామిరెడ్డి తప్పించుకు తిరుగుతున్నారని కూటమి పక్షాలు చెబు తున్నాయి. ఈవీఎంలను ధ్వంసం సందర్భంగా టీడీపీ ఏజెంట్‌పై దాడి ఘటనలో పిన్నెల్లిపై హత్యాయత్నం కేసు నమోదయింది. కారంపూడిలో దాడి కేసులో సీఐ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పిన్నెల్లి బ్రదర్స్‌పై మరో హత్యాయత్నం కేసు నమోదయింది. ఇవి కాకుండా ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనలో మరో కేసు నమోదయింది. మొత్తం నాలుగు కేసులు ఆయనపై ఉన్నాయి. హత్యాయత్నం కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన పిటిషన్లు వేశారు. గతంలో ఎన్నికల కౌంటింగ్ ఉండటంతో ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే ఈ మధ్యంతర బెయిల్‌పై బాధితులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. అప్పట్లో హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌పై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీంతో పిన్నెల్లి పిటిషన్లపై గతంలోనే వాదనలు విన్న ఏపీ హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది.

## పఠాన్‌కోట్‌లో ఉగ్రవాదుల సంచారం

న్యూఢిల్లీ,జూన్ 26 : భారత వాయుసేన కీలక స్థావరం ఉన్న పఠాన్ కోట్ జిల్లాలో భారీ ఆయుధాలతో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు భద్రతా దళాలు గుర్తించాయి. దీంతో బుధవారం జిల్లాలో హైఅలర్ట్ ప్రకటించారు. పలు గ్రామాల్లో దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. బోర్డర్ రేంజి డీఐజీ రాకేశ్ కుశాల్ మాట్లాడుతూ గత రాత్రి అనుమానాస్పద కదలికలను గుర్తించినట్లు పేర్కొన్నారు. దీంతో ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టినట్లు తెలిపారు. ఇప్పటికే బీఎస్ఎఫ్, సహా అన్ని సెక్యూరిటీ ఏజెన్సీలకు అలర్ట్‌లు జారీ చేశామన్నారు. పఠాన్‌కోట్ ఎస్ఎస్పీ సుహైల్ ఖాసీం మిర్ ఈ వివరాలను వెల్లడిస్తూ.. ఇద్దరు సాయుధులు కోట్ భట్టియాన్ గ్రామ పరిసరాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించాం. ఈ ప్రాంతం జమ్మూ కశ్మీర్‌లోని కథువా జిల్లాతో సరిహద్దులు పంచుకొంటోంది. ఈ అనుమానితులే కథువాలోని కోట్ పన్నూలో కూడా సంచరించినట్లు తెలిసింది' అని వెల్లడించారు. ఈ నెల 12వ తేదీన పాక్ నుంచి కథువా జిల్లా సుక్‌పాల్ గ్రామంలోకి చొరబడిన ఇద్దరు అనుమానితులను భద్రతా దళాలు కాల్చి చంపాయి. 2016 జనవరిలో పఠాన్‌కోట్‌లోని వాయుసేన స్థావరంపై ఉగ్రవాదులు విరుచుకు పడ్డారు. అప్పట్లో కూడా వారు తొలుత వీధుల్లో తిరుగుతూ వాహనాలను హైజాక్ చేసి ఎయిర్‌ఫోర్స్ బేస్‌లోకి ప్రవేశించారు. ఆ తర్వాత అక్కడే భారీగా పెరిగిన గడ్డిలో నక్కారు. తెల్లవారుజామున సిబ్బంది క్వార్టర్స్‌లోకి ప్రవేశించి దాడి చేసి పలువురి ప్రాణాలను బలిగొన్న విషయం తెలిసిందే. వీరిని పూర్తిస్థాయిలో మట్టుబెట్టడానికి కొన్ని రోజులు వాయుసేన, ఇతర భద్రతా దళాలు శ్రమించాల్సి వచ్చింది. నాడు ఎయిర్‌ఫోర్స్ కీలక ఆయుధ సంపత్తికి ఎటువంటి నష్టం జరగక పోవడమే పెద్ద ఊరట.

## రోడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి



(మొదటిపేజీ తరువాయి)

చేశారు. రోడ్లు సరిగా నిర్వహించలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు సూచించారు. గుంతలతో కూడిన రోడ్లు, టోల్‌ల వద్ద రద్దీ.. ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మీరు మంచి సేవలు అందించలేనప్పుడు టోల్ ఛార్జీ వసూలు చేయొద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించరు. చాలామంది ఇప్పటికే సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. కాబట్టి మంచి రోడ్లు అందివ్వలేనప్పుడు టోల్ వసూలు చేయకూడదు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్లపై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయకులుగా మేం ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది' అని గడ్కరీ అన్నారు. టోల్ ప్లాజాల వద్ద ఆలస్యం కాకుండా చూడాలని నేషనల్ హైవే ఫీల్డ్ ఆఫీసర్లకు సూచించారు. శాటిలైట్ ఆధారిత టోల్ ఛార్జీల వసూలు విధానాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించనున్నట్లు గడ్కరీ తెలిపారు. తొలి దశలో 5 వేల కిలోమీటర్ల రహదారులపై ఈ టోల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తొలుత కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అనుమతిస్తారు. టోల్ వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్‌ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉంటుంది.

# గంజాయి నిర్మూలనకు 100 రోజుల ప్రత్యేక ప్రణాళికతో పటిష్ట చర్యలు

**- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ**



**అనకాపల్లి, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.వి..మురళీకృష్ణ నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి, దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన మరియు ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, 174 సీఆర్పీసీ కేసులు, గంజాయి కేసులు మరియు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్‌లో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారుల నుండి తెలుసుకొని త్వరితగతిన దర్యాప్తు చేయుటకు పని సూచనలు చేస్తూ, గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో గంజాయి అక్రమ రవాణా ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని ఆదేశించారు. ప్రధానముగా ఒరిస్సా సరిహద్దు జిల్లాల నుండి మరియు ఏజెన్సీ ప్రాంతం వైపు నుండి వివిధ మార్గాల్లో గంజాయి అక్రమ రవాణా నిరోధించేందుకు అనకాపల్లి జిల్లాలో నాలుగు స్టాటిక్ చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేయడంతో పాటు డైనమిక్ వెహికల్ చెక్ పాయింట్లను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా జిల్లాలో 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంజాయి రవాణా కు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి రవాణా జరిగే మార్గాలను గుర్తించి వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, గంజాయి కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నిందితులను అరెస్టులు చేయడం, తరచూ నేరం చేసే గంజాయి నేరస్తుల కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరస్తులు అక్రమంగా సంపాదించిన ఆస్తులను చట్టప్రకారం స్వాధీనపరుచుకోవడం గురించి కూడా చర్చించారు. జూన్ 26న జరుపుకునే అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు, అవగాహన సదస్సుల రూపంలో చేపట్టాలని సూచించారు. రౌడీ షీటర్ అందరి పైన, ప్రత్యేక నిఘా ఉంచి, తరచూ వారికి కౌన్సిలింగ్ ఇస్తూ నేర ప్రవృత్తికి దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జూన్ 29న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కాంపౌండబుల్ కేసులను స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తమ సిబ్బందితో ప్రత్యేక ప్రణాళికతో పనిచేసి, కోర్ట్ కానిస్టేబుల్స్/కోర్ట్ మానిటరింగ్ సెల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సమన్వయం ద్వారా ఎక్కువ కేసులు డిస్పోజ్ చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఇరు పార్టీలు స్వచ్ఛందంగా రాజీ చేసుకోదగిన కేసుల్లో ఉభయ పక్షాల వారిని లోక్ అదాలత్ ప్రవేశపెట్టడం వలన ప్రజలకు సమయం వృధా కాకుండా మరియు డబ్బు వృధా కాకుండా చేయగలిగిన వారమవుతమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే, ఇతర రోడ్డు మార్గాల్లో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా వారి సమస్యలను తెలుసుకుని అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు .విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ యస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఇనస్పెక్టర్‌లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, గణేష్, సతీష్ మరియు సంజీవరావు, ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లా సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**కె.కోటపాడు, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.పట్నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని పాఠశాలల హెచ్ఎంలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎ.ఎం.ఎం.లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ డయేరియా, సీజనల్ వ్యాధులబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఇంటింటా ప్రచారం, ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.లంకవానిపాలెం పి.హెచ్.సి. వైద్యాధికారిణి డాక్టరు శైలజా సురేష్ కుమార్ మాట్లాడుతూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోగాల బారిన పడితే అశ్రద్ధ చేయకుండా వైద్య, ఆరోగ్య సిబ్బందిని, డాక్టర్లను వెంటనే సంప్రదించాలన్నారు. ఆర్.డబ్ల్యు.ఎస్.ఎస్.శాఖ ఏఈ అల్లు శ్వేత మాట్లాడుతూ ఎనిమిది రకాల నీటి నాణ్యత పరీక్షల గురించి వివరించారు. రక్షిత నీరు కలుషితం కాకుండా కాపాడుకోవాలన్నారు. ఎంఈఓ కూనిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, విద్యార్థులకు వేడిగా వడ్డించాలని సూచించారు. ఎంఈఓ-2 డి.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

**రైతన్న కార్మికుల సంక్షేమ సంఘం**




**కె.కోటపాడు, జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):** రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేందుకు తమ సంఘం కృషి చేస్తుందని రైతన్న కార్మికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సప్ప శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మర్రివలసలో బుధవారం రైతన్న కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల సమస్యలు, సాగులో లాభనష్టాలు, ప్రభుత్వం నుండి అందుతున్న రాయితీలు తదితర విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా విత్తన సరఫరా పూర్తిస్థాయిలో జరగలేదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రైతులకు సాగుసాయం రూ.20,000లను ఈ ఖరీఫ్ సీజన్లోనే అందించేందుకు కృషిచేయాలన్నారు.ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉద్యాన పంటలసాగు చేస్తున్నందున ఆధునిక పద్ధతిలో కూరగాయల సాగుపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. నకిలీ విత్తనాలను అరికట్టాలన్నారు. వీటన్నింటిపై రైతులకు అవగాహన కలిగించి వారికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన రాయితీలకు కృషి చేస్తామని శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సియాద్రి రవి, మండల కో-ఆర్డినేటరు ఇల్లాకు రాము, గ్రామ కమిటీ సభ్యుడు ఈర్లె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## కొందరి స్వార్థం-అందరికీ అనర్థం

**అరిగిపాలెంలో రాచ్చెరువు కాలువ ఆక్రమణ**

**వర్షాకాలంలో ముంపునకు గురవుతున్న ఎస్సీ కాలనీ**

**దుర్గంధం వెదజల్లుతున్న నిల్వ నీరు**

**పట్టించుకోని గ్రామ, మండల స్థాయి అధికారులు**

**వేపాడ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఎవరు ఎలా పోతే మనకెందుకు.మనం బాగుంటే చాలు అన్న కొందరి స్వార్థం అందరికీ అనర్థం తెస్తోంది.అందరూ బాగుంటే అందులో మనం కూడా బాగుంటాం కదా అన్న మంచి ఆలోచన లేకపోవడం వల్ల జరిగే అనర్థాలు అక్కడ ఉండే వారందరికీ ముప్పు సంభవించే అవకాశం ఎంతైనా ఉంది.ఆ విషయాలను అక్కడ జీవిస్తున్న ప్రజలు,ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే పాలకులకు ఖచ్చితంగా ఉండాలి.వివరాల్లోకి వెళ్తే మండలంలోని అరిగిపాలెం గ్రామంలోని కొందరి బిసిల స్వార్థం వల్ల అక్కడ నివసించే ఎస్సీ కాలనీ వాసులంతా ఏడాది పొడవునా నరకం చూస్తున్నారు.ఈ కాలనీకి సమీపంలో గల రాచ్చె రువు నుంచి ఎస్సీ కాలనీ పక్కనుంచి ఆర్.అండ్.బి.రోడ్డు మదుం గుండా సోంపురం పొలాల్లోకి సాగునీరు,వర్షపు నీరు ప్రవహించాల్సి ఉంది. అయితే తారు రోడ్డు పక్కన ఇల్లులు నిర్మించుకున్న కొంతమంది బీసీలు రాచ్చెరువు కాలువను ఆక్రమించడంతో వర్షపు నీరు పోయే మార్గం లేక ఎస్సీ కాలనీలో నీరు నిల్వ ఉండి చెరువుగా తయారయింది.ఆ కారణంగా నిల్వ ఉన్న నీరు బాగా మురిగిపోయి అక్కడి ప్రజలకు నిరంతరం దుర్గంధం వెదజల్లుతోంది.దాంతో ఎస్సీ కాలనీ ప్రజలు ఎన్ని సార్లు అధికారులకు,గ్రామ స్థాయి పాలకులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు.సుమారు నెల రోజుల నుంచి అడపా దడపా వర్షాలు పడుతుండడంతో ఎస్సీ కాలనీ చెరువును తలపిస్తోంది.ఇప్పటికైనా పాలకులు స్పందించి రాచ్చెరువు కాలువ ఆక్రమణలను తొలగించి వర్షపునీరు,సాగునీరు పొలాల్లోకి పోయే విధంగా చర్యలు చేపట్టి ఎస్సీ కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా సరి చేయాలనీ అక్కడి ప్రజలు కోరుతున్నారు. కాలువను ఆక్రమించి,కాలువపై అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో కాలువ గుండా నీరు పారకపోవడంతోఎస్ కాలనీ ముంపుకి గురై నానా అవస్థలు పడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు పారే కాలువ పై ఆక్రమణలను గుర్తించి తొలగించాలని,లేకుంటే జల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఎస్సీ కాలనీవాసులు వాపోయారు.

## చెడు వ్యసనాలతో యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**మార్గద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీలో కలెక్టర్ ఎస్పీ**



**అనకాపల్లి,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** యువత మారక ద్రవ్యం లు బారినపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి కోరారు.అంతర్జాతీయ మార్గద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారము అనకాపల్లి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు స్థానిక రింగ్ రోడ్‌లో ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ ప్రారంభించారు అక్కడి నుండి ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్ గుండా నాలుగు రోడ్లు కూడలిలో మానవహారం నిర్వహించి డ్రగ్సకి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీ మాట్లాడుతూ మన దేశంలో ముఖ్యంగా యువత మార్కద్రవ్యాల బానిసలై వారి భవిష్యత్తు లు నాశనం చేసుకుంటున్నారని మార్గ ద్రవ్యాలు వాడకం రోజురోజుకు పెరుగుతుందని ఆందోళన కలిగించే విషయమని అన్నారు యువత ఈ దేశానికి వెన్నుముక లాంటి వారిని చెడు వ్యసనాలు పట్ల దూరంగా ఉండి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా ఉండాలని కోరారు అలాగే మార్గ ద్రవ్యాలకు సంబంధించి జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు ఇటీవల చేసిన అధ్యయనంలో కొత్తగా యువత మద్యం సిగరెట్లు గంజాయి మార్గ ద్రవ్యాలు అలవాటు చేసుకుని మత్తుకు బానిసలు అవుతున్నారు అన్నారు ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయమని అన్నారు విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించి వారిని ఎప్పటికప్పుడు గమనిస్తూ మంచిదారిలో నడిచేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే మార్గ ద్రవ్య నియంత్రణకు జిల్లాలో నాలుగు ప్రధాన కేంద్రాల వద్ద చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క చెక్ పోస్ట్ లను పోలీస్ స్టేషన్లోకి అనుసంధానం చేయడం జరిగింది అన్నారు గంజాయి అక్రమ మద్యం డ్రగ్స్ వంటి అమ్మకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు గతంలో అక్రమ వ్యాపారాలు చేసిన వారిపై కూడా చర్యలు తప్పు వని రు అనంతరము నెహ్రూ జంక్షన్ వద్ద మారకద్రవ్యాల వినియోగించడం వలన కలిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ఏఎస్పీ విజయ భాస్కర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమణి డిఎస్పి అప్పలరాజు టౌన్ సీఐ శంకర్రావు ట్రాఫిక్ సిఐ పైడుపునాయుడు టౌన్ ఎస్ఐ సత్యనారాయణ డి ఎడిషన్ సెంటర్ జిల్లా ఇన్చార్జి సూర్య ప్రకాష్ రావు అన్ని శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు సకాలంలో రాయితీపై వరి విత్తనాలు అందించాలి

**- వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి**



**వేపాడ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ప్రతి ఒక్క రైతుకు సకాలంలో రాయితీపై వరి విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు పంపిణీ చేయాలని వేపాడ మండల వైసీపీ అధ్యక్షులు జగ్గు బాబు కోరారు. మండలంలో రామస్వామి పేట సచివాలయం వద్ద రాయితీపై వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శివ ఆధ్వర్యంలో రైతులకు జగ్గు బాబు చేతుల మీదుగా వరి విత్తనాలను పంపిణీ చేశారు. వర్షాకాలం సమీపిపిస్తున్న నేపథ్యంలో రైతులు ఖరీఫ్ పంటలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎమర్జెనీకి వ్యతిరేకంగా పోరాడిన వారికి బీజేపీ ఎం.పీ కార్యాలయంలో ఘన సన్మానం



**అనకాపల్లి.జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని భాజపా నేతలు అనకాపల్లి ఎం.పీ కార్యాలయంలో నిర్వహించారు. నాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన లంక సన్యాసిరావు, చుక్క ప్రకాష్, బొడ్డేడ చలపతి భాజపా నాయకులు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి ఎమర్జెన్సీ పాలన ఓ నిదర్శనమని ఎమర్జెన్సీ గ్రహణం స్వాతంత్ర్య భారత చరిత్రలో చీకటి అధ్యాయం. ప్రజాస్వామ్య పునాదులను కదిలించడానికి నాటి ప్రధాని ఇందిరా గాంధీ నియంతగా వ్యవ హరించిన తీరు అత్యంత దౌర్భాగ్యం.ప్రశ్నించిన ఎం.పీల సభ్యత్వాన్ని రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, పౌర హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు సాగిన నియంతృత్వ, నిరంకుశ ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడిన వీరులందరికీ జోహార్లు అని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ ఇప్పటికే ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు ద్వారాంపుడి పరమేశ్వరరావు నాడు అరెస్ట్ అయిన వారిని ఘనంగా సన్మానించిన అనంతరం మాట్లాడుతూ సీ.ఎం రమేష్ ఆదేశాలు మేరకు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం కార్యక్రమం నిర్వహించమని దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ పాలనను ఎప్పటికీ మరువలేమని అలాంటి చీకటి రోజులు ఎప్పటికీ రాకూడదని తెలిపారు.అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఎన్ని అడ్డదారులైనా తొక్కేందుకు, ప్రజ్వా స్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వెనుకాడదనే దానికి ఎమర్జెన్సీ పాలనే ఓ ఉదాహరణ అని తెలిపారు.ఎమర్జెన్సీ సమయంలో జిల్లావ్యాప్తంగా దేశభక్తులు ఎమర్జెన్సీ ఉద్యమంలో పాల్గొన్న స్థానిక నాయకులుకు చిరు సత్కారం చేసి వారిని గౌరవించుకోవడం మనందరి భాద్యత అని తెలియజేసారు. బీజేపీ సీనియర్ నాయకులు సత్యారావు మాస్టారు మాట్లాడుతూ ఆ చీకటి రోజులు తలుచుకుంటేనే భయమేస్తుందన్నారు. అప్పటి ఇందిరా గాంధీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతూ ఎంతోమంది దేశభక్తులు జైలుకు వెళ్లారన్నారు.ప్రజాస్వా మ్యాన్ని మనందరం గౌరవించి కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంటుందన్నారు. కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయ కులు డాక్టర్ వెంకట సత్యనారాయణ, ఓబీసీ రాష్ట్ర నాయకులు కర్రి రామకృష్ణ, ఎమర్జెన్సీ వ్యతిరేక దిన కార్యక్రమం ఇంచార్జ్ నాగేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు,గేదెల స్వరూప్, మండల నాయకులు నర్సింగ్ యాదవ్, భాస్కర్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ బాల భాస్కర రావు



**వేపాడ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రం వేపాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి-2 పి.బాల భాస్కరరావు బుధవారం సందర్శించారు. ముందుగా ఆయన పాఠశాల పరిసరాలను,మరుగుదొడ్ల నిర్వహణ పరిశీలించారు. అనంతరం ఒకటి, రెండు తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో చదివించడం, రాయించడం వంటి కృత్యాలు చేయించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కొప్పాక హైస్కూల్లో స్వచ్ఛ సర్వేక్షణ




**అనకాపల్లి. జూన్ 26 (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి జిల్లా కొప్పాక హైస్కూల్లో విద్యార్థిని,విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాన్ని జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశానికి 84వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలాబాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఎక్కడపడితే అక్కడ కాగితాలు చెత్తలు వెయ్యకూడదని డస్ట్ బిన్ ఏర్పాటు చేసిన దగ్గర మాత్రమే వేయడం వల్ల స్కూల్లో బయట వాళ్ళు వచ్చినప్పుడు ఇక్కడ వాతావరణం క్లీన్ అండ్ గ్రీన్‌గా కనబడితే తల్లిదండ్రులకు మంచి వాతావరణంలో పిల్లలు చదువుకున్నారని భావన కలుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించడానికి ఆసక్తి చూపుతారని నీలా బాబు అన్నారు. ఉపాధ్యాయులు సిబ్బంది పర్యవేక్షణలో స్కూల్‌కి మంచి పేరు తీసుకురావాలని దానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని నీలాబాబు అన్నారు. జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామీణ ప్రాంతం అవడం వల్ల దోమలు క్రిమి కిటకాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని శానిటరీ సూపర్వైజర్ ఆర్ రవికుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ మాణిక్యాలరావు ఎం అప్పారావు సిహెచ్ గణేష్ సానిటరీ సెక్రటరీలు డి.భాస్కరరావు వి.గీత సన్యాసి కే రాజు మలేరియా డిపార్ట్మెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు బోయిన మురళి వానపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బంకిం చంద్ర చటర్జీ జయంతి



**అనకాపల్లి. జూన్ 26 (ఆంధ్రపత్రిక):** భారత స్వతంత్ర సంగ్రామంలో సమరశంకంగా పనిచేసిన జాతీయ గేయం వందేమాతరం రచయిత బంకిం చంద్రచటర్జీ జయంతి వేడుకలు జిఎస్ఆర్ యువ సేన ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కసింకోట మండలం సోమవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గౌంతిన శ్రీనివాసరావు బంకిం చంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, బంకిం చంద్రచటర్జీ ఆధునిక భారతీయ స్వతంత్ర చరిత్రలో అగ్రగన్యుడు. బెంగాలీ భారతీయ సాహిత్యాలను ఆయన ఒక శతాబ్దం పాటు ప్రభావితం చేశారు. ఒక మహాకవి రచించిన దేశభక్తి గీతం ప్రజలను ఉత్తేజపరిచి ఉద్యమింప చేసిందన్నారు. భారతదేశ స్వాతంత్రోద్యమం, చైతన్యవంత మవుతున్నప్పుడు వందేమాతరం గీతం ఉద్యమ వేగాన్ని మరింత పెంచింది. ప్రపంచ సాహితి చరిత్ర జాతుల విముక్తి పోరాటాల్లో జాతి జనులను ఉత్తేజపరిచి ఉద్యమింప చేసింది. స్వతంత్ర భారతదేశ కోసం కొత్త రాజ్యాంగం రాస్తున్నప్పుడు వందేమాతరం గీతం జాతీయగీతం హోదా దక్కలేదు కానీ రాజ్యాంగ బద్ధంగా సభాధ్యక్షులు భారత తొలి రాష్ట్రపతి అయిన రాజేంద్రప్రసాద్ 1950 జనవరి 24వ తేదీన వందేమాతరం గీతానికి జాతీయ గీతం హోదా ఇస్తున్నట్టు ప్రకటించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకునాయుడు, తిర్రి చిరంజీవి, నారిపల్లి ప్రసాద్, మండల కోర్ కమిటీ సభ్యులు తెరపల్లి శ్రీను, కాసిందేవ్ వెంకట అప్పారావు రాము, తిర్రి కోన రాజు, బండారు రామారావు, మారిశెట్టి నాగరాజు, బుదిరెడ్డి వెంకట సత్య రావు, గుండు రమేష్, అగ్రహారపు సోమేశ్, నిమ్మదాల మనోజ్, ముత్త నాగరత్నం, ద్వారపూడి అప్పలరాజు, గణేష్ రాజు తలుపులు గ్రామ ప్రజలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు హాజరు కావాలి

**మండల విద్యాశాఖ అధికారి జగదీశ్వరరావు**



**వేపాడ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు హాజరుకావాలని మండల విద్యాశాఖ అధికారి జి.జగదీశ్వరరావు కోరారు. మండలంలోని ఓబలయ్యపాలెం ప్రాథమిక పాఠశాలను బుధవారం ప్రార్థన సమయంలో ఆయన సందర్శించారు.విద్యార్థులు ప్రార్థన గీతాలను లయబద్ధంగా, రాగయుక్తంగా అక్షర దోషం లేకుండా ఆలపించాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో గల స్మార్ట్ టీవీ ద్వారా విద్యార్థులకు వందేమాతరం, మా తెలుగు తల్లి, జనగణమన గీతాలను వినిపించారు. అనంతరం ఆయన ఇయర్ ప్లాన్,స్కూల్ టైం టేబుల్, క్లాస్ టైం టేబుల్, లెసన్ ప్లాన్, డైరీలు, టీచర్ లెసన్ ప్లాన్ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం

# యువత వల్లే సాధ్యం

**- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**




**చీరాల,జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):** దేశ భవిష్యత్తు యువత పై ఆధారపడి ఉంటుందని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విద్యార్థులకు తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా చీరాల పట్టణంలోని ఆర్.జె.ఎస్ కల్యాణ మండపంలో బుధవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల గురించి చీరాల పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, యువతను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ప్రసంగిస్తూ ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం అనేది ప్రపంచ దేశాలకు తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. అందువలనే ప్రతి సంవత్సరం జూన్ 26 తేదిని అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేఖ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. మాదకద్రవ్యాలకు ఆకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత, విద్యార్థులే ఉన్నారన్నారు. ఒక్కసారి మాదకద్రవ్యాలు సేవిస్తే ఏమికాదులే అనే ఆలోచన దోరణిలో ఉండి, వాటిని ఆస్వాదించేందుకు మొదలయ్యే మాదకద్రవ్యాల వినియోగం తుదకు వాటికి బానిసలుగా మారే స్థితికి చేర్చుతుందన్నారు. ఒక్కసారి వాటికి బానిసలుగా మారినవారు వాటిని పొందేందుకు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడి వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమరవాణా, వినియోగం చట్టప్రకారం నేరమన్నారు. ఈ చర్యలకు పాల్పడితే 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధింపబడే అవకాశం ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తు యువత, విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమము నిర్వహించడం జరిగిందన్నారు. కావున యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని, ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎవరైన మాదకద్రవ్యాలకు బానిసలై ఉంటే, వారిని ఆ ఉబిలోనుండి బయటకు తీసుకు వచ్చేందుకు పోలీస్ శాఖ సహాయం చేస్తుందన్నారు. ఎక్కడైనా, ఎవరైనా మాదకద్రవ్యాలను కలిగి ఉన్న, విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గారికి లేదా ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు, యస్.ఇ.బి టోల్ ఫ్రీనెంబర్ 14500కు కాల్ చేసి సమాచారం అందించాలని, సంఘంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలియజేసినారు. అనంతరం విద్యార్థుల చేత డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతామని, డ్రగ్స్ ను దరి చేరనీయమని, ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే ఊరుకోమని, డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ బి.ప్రసాద్ డిసీఐసీ కన్వీనర్ దాసరి ఇమ్మానియల్ న్యాయవాదులు శ్రీకాంత్, భానుప్రకాష్ లు, వివిధ కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక

# దినోత్సవ ర్యాలీ

**వేటపాలెం, జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వేటపాలెం మండల కేంద్రం లో వేటపాలెం ఎస్సై జి సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి సురేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల అమానవీయ సంఘటనలకు ఆస్కారం కలుగుతుందని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. మాదకద్రవ్యాలు వినియోగిస్తున్న విక్రయిస్తున్న వారి సమాచారం తమకు గానీ డయల్ 100 కు గాని సమాచారం అందించాలని అట్లు అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి వీధుల్లో ర్యాలీ నిర్వహించి, సెంటర్లో మానవహారం గా ఏర్పడి మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శామ్యూల్, మహిళా పోలీసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**- పొన్నూరు ఎస్ ఈబీ సీఐ సుకన్య**



**పొన్నూరు,జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):**విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పొన్నూరు ఏస్ ఈబీ సీఐ సుకన్య అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పొన్నూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన అవగాహన కార్యక్రమంలో సుకన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం అనేది తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. అందు వలనే ప్రతి సంవత్సరం జూన్ 26 తేదిని అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేఖ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. మాదకద్రవ్యాలకు ఆకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత, విద్యార్థులే ఉన్నారన్నారు. ఒక్కసారి వాటికి బానిసలుగా మారినవారు వాటిని పొందేందుకు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడి వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమరవాణా, వినియోగం చట్టప్రకారం నేరమన్నారు. ఈ చర్యలకు పాల్పడితే 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధింపబడే అవకాశం ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తు యువత, విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమము నిర్వహించడం జరిగిందన్నారు. కావున యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని, ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎవరైన మాదకద్రవ్యాలకు బానిసలై ఉంటే, వారిని ఆ ఉబిలోనుండి బయటకు తీసుకు వచ్చేందుకు పోలీస్ శాఖ సహాయం చేస్తుందన్నారు. ఎక్కడైనా, ఎవరైనా మాదకద్రవ్యాలను కలిగి ఉన్న, విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వెంటనే సంబంధిత యస్.ఇ.బి టోల్ ఫ్రీ నెంబర్ 14500 కు కాల్ చేసి సమాచారం అందించాలని, సంఘంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు.అనంతరం విద్యార్థుల చేత డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని, డ్రగ్స్ ను దరి చేరనీయమని, ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే ఊరుకోమని, డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపిస్తామని విద్యార్థుల మానవ హారంగా చేరి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం.శ్రీధర్ బాబు,మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మా సహనం నశిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు

**ప్రజలు శాంతిని కోరుతుంటే వైసీపీ నేతలు అలజడులను సృష్టిస్తున్నారు**

**మా సహనాన్ని అసమర్థతగా భావిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు**

**జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**గుంటూరు,జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):**అధికారం కోల్పోయినా వైసీపీ నేతలు తమ అరాచకాలను, దాడులను కొనసాగించటంపై జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు దాడులు చేస్తుంటే అరికట్టలేని స్థితిలో పోలీసులున్నారా అంటూ ప్రశ్నించారు. వైసీపీ మత్తు నుంచి పోలీసులు బయటకు రావాలంటూ హితవు పలికారు. పత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం యస్సి కాలనీలో టీడీపీ శ్రేణులపై వైసీపీ నేతలు మూకుమ్మడిగా దాడులు చేయడంపై ఆయన బుధవారం ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఐదేళ్లుగా విధ్వంసకాండ సృష్టించిన వైసీపీ నేతలు అధికారం కోల్పోయినా దాడులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నేతలకు ఇంకా సిగ్గురాకపోవటం శోచనీయమన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు సహనం వహించమంటూ మా చేతులు కట్టేస్తున్నారని, తమ సహనాన్ని అసమర్థతగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వైసీపీ నేతల్ని ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో ఊహించని ఓటమి ఎదురవడంతో జగన్ రెడ్డికి మతిభ్రమించి రాష్ట్రాలు పట్టుకొని తిరుగుతుంటే కార్యకర్తలు మాత్రం దాడులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులని కోరారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని, శాంతి భద్రతల విషయంలో పోలీసు వ్యవస్థ కఠినంగా వ్యవహరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలోరాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా వెళ్తున్న క్రమంలో ఇలాంటి దాడులు ప్రగతి నిరోధకంగా మారుతాయని ఆళ్ళ హరి ఆందోళన వ్యక్తం చేశారు.

## వైద్య విద్య శాఖా మంత్రి వై.సత్యకుమార్ యాదవ్

# కలిసిన బిజెపి నాయకులు



**గుంటూరు,జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):**ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖా మంత్రి వై సత్యకుమార్ యాదవ్‌ని సచివాలయము నందు బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంలో మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్యం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సామాన్యులకు ఉచిత వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు కొరత లేకుండా అధికారులు దృష్టి సారించాలని అన్ని ప్రాంతాలలో ఆయుష్ వైద్యం వినియోగించుకుని వ్యాదులను ముందుగానే కట్టడి చేసే విధానాలను ప్రోత్సహించాలని సూచించడం జరుగుతోందని వారు తెలిపారు. వారికి ఉన్న దార్శనికతకు ఆరోగ్యశాఖలో గతంలో జరిగిన లోటుపాట్లను తొలగించి నూతన ఒరవడితో రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రక్షాళన జరుగుతుందని ఆశిస్తున్నామని బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, రాష్ట్ర మీడియా కోకన్వీనర్ వెలగలేటి గంగాధర్, బీజేపీ సీనియర్ నాయకులు విజయభాస్కరరెడ్డి, జాతీయ నేచురోపతీ సభ్యురాలు బొల్లాప్రగడ శ్రీదేవి తెలిపారు.

## కళ్ళం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా

# మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం

**- విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అవగాహన సదస్సు**




**గుంటూరు.జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):**గుంటూరు శివారులో నెలకొన్నకళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ నందు డిప్లొమా మొదటి సంవత్సరం విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభం సందర్భంగా బుధవారం నాడు అవగాహన సదస్సు ను జరుపుకున్నారని కళాశాల డైరెక్టర్ డా యం ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ డిప్లొమా సంబంధిత కోర్సులు లో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ లలో ప్రవేశం పొందిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు 500 మందికి పైగా ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సభలో కళాశాల చైర్మన్ శ్రీ కళ్ళం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాల లో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థి కి విద్యా మరియు ఉపాధి కల్పన ముఖ్య ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా బి యస్ బి రెడ్డి మాట్లాడతూ డిప్లొమా విద్యార్థులకు ప్రస్తుత కార్పొరేట్ కంపెనీలు లో ఉపాధి అవకాశాలుకు అవసరమయ్యే సాంకేతిక విద్య ను అందిస్తున్న ఏకైక కళాశాల మాది అని చెప్పారు. ఈ సభలో కళాశాల ఉపాధి కల్పన అధికారి డా పి ఎల్ మాధవరావు మరియు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమర్జన్సీ దేశానికి చీకటి కోణం

**- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముప్పల వెంకట రమణ**



**బాపట్ల,జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):**భారత దేశానికి ఎమర్జెన్సీ ఒక చీకటి కోణం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముప్పల వెంకట రమణ అన్నారు.ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక టౌన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ రాధా కృష్ణ అధ్యక్షత వహించారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ తన ప్రధాని పదవిని కాపాడుకోవడానికి అప్పటి కీలుబొమ్మ రాష్ట్రపతి ఫకృద్దీన్ అహమ్మద్ ద్వారా అత్యంత చీకటి చట్టం అయిన అత్యయిక ఎమర్జెన్సీ చట్టంను దేశ ప్రజలపై విధించారు. ఈ చట్టం ద్వారా ప్రజలకు వున్న ప్రాథమిక హక్కులను హరించి అనేక మంది దేశ భక్తులను, ఉద్యమకారులను జైలులో పెట్టీ అత్యంత క్రూరంగా అణిచివేయడం జరిగిందన్నారు.అర్ ఎస్ ఎస్ ను కూడా నిషేధించడం జరిగింది. లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ వంటివారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం ఉవ్వెత్తున నిర్వహించి తప్పనిసరి పరిస్థితులలో ఎమర్జెన్సీ ఎత్తివేయడం జరిగింది. తదుపరి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైంది. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ కాలంలో జైలుపాలైన వారిని గుర్తించి భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో దేశవ్యాప్తంగా సన్మానించుకొని ఆనాటి చీకటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, సన్మాన గ్రహీతలు మంతెన కృష్ణం రాజు, మంతెన నాగరాజు, మంతెన గంగాధర రాజు, నరసింహమూర్తి రాజు, వల్లూరు పార్థసారథి, నాయకులు బాబూ నాగేంద్ర, కామరాజుగడ్డ శ్రీనివాస్,నాళం నరేష్, నటరాజన్, ముప్పల శ్రీనివాసులు, బాల నారాయణ, బూర్లె రత్తయ్య, గుంఢ్రెడ్డి శ్రీహరి,సుగ్గుణ గణేష్, కర్లపాలెం, బాపట్ల రూరల్ పిట్టల వాని పాలెం మండల అధ్యక్షులు సాంబశివ రెడ్డి, కొమ్మినేని సూర్యనారాయణ, తోటకూర శ్రీనివాసరాజు, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కిలి గడ్డ శ్రీనివాస రాజు, జగన్నాథ శాస్త్రి, పరిమి సాయి, కొట్రా రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు

# కాబోతు రామస్వామి వర్ధంతిని జయప్రదం చేయండి



**పొన్నూరు,జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):**కష్టించి పని చేసే వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస కూలీ కోసం నిరంతరం కృషి చేసిన ఘనత కాబోతు. రామస్వామి కే దక్కుతుంది అని వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి. కాబోతు. ఈశ్వరరావు అన్నారు.బుధవారం పొన్నూరు ఐ లాండ్ సెంటర్లో కాబోతు. రామస్వామి వర్ధంతికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కాబోతూ .రామస్వామి 68వ వర్ధంతి ఈనెల 30వ తేదీన గుంటూరు కొత్తపేట లో సీపీఐ కార్యాలయం లో జరుగుతుందన్నారు. వర్ధంతి కార్యక్రమంలో ఎక్కువ సంఖ్య లో ప్రజలు హాజరు కావాలని పిలుపు నిచ్చారు. రామస్వామి వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేసి వేల సంఖ్యలో కూలీలను సమీకరించి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారన్నారు.కనీస కూలీ కోసం నిరంతరం పోరాడారని, భూస్వాముల నుండి ప్రభుత్వము నుండి నిర్బంధాలు ఎదురుకొని, పోరాటాల ద్వారా కూలి రేట్లు పెంపు సాధించారని అన్నారు. రామస్వామి నీ పట్టుకునే ప్రయత్నం లో పోలీసులు ఆయన పుట్టిన దావులూరు గ్రామములో 3 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ రామస్వామి అజ్ఞాత జీవితం గడిపి వ్యవసాయ కార్మికులకోసం నిరంతరం పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉ పాధ్యక్షుడు, గుర్రంకొండ సత్యానంద ము, పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్.గౌస్, ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరే టి రామారావు, శ్రీను, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**చౌడేపల్లి, జూన్ 26 (ఆంధ్రప్రత్రిక):**మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంపొందిద్దామని, వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( చిత్తూరు జిల్లా పి.కొత్తకోట) కళాశాల విద్యార్థులు హర్షవర్ధన్, హేమంతులు అన్నారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు కింద కళాశాల విద్యార్థులు ఇరికిపెంటలో వెంకటరామయ్య శెట్టి, పొలంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

వన సంరక్షణతో మానవాళికి రక్షణ ఉంటుందన్నారు. మొక్కలు నాటాలని వాటిని నరికితే క్షామం తప్పద ని అన్నారు. ముఖ్యంగా అడవులకు నిప్పు పెట్టరాదని దానివల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతిని కరువు వచ్చే సమస్య ఉందన్నారు. అనంతరం గాలి, నీటి, కాలుష్యం, ఆరోగ్య సంరక్షణ, ఆహారపు, అలవాట్లు వంటి వాటిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతామన్నారు.

నీరు, గాలిని కలుషి తం చేయడం వల్ల వాతావరణంతో పాటు ప్రజా ఆరోగ్యం దెబ్బతింటుంది అన్నారు. మనం తీసుకుంటున్న ఆహార పదార్థాలు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం**

**కోరుకొండలో విద్యార్థులు ర్యాలీ, మానవహారం**





**కోరుకొండ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):**కోరుకొండ ఎస్ఈబి ఇన్స్పెక్టర్ కె.బంగారురాజు ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ముగింపు కార్యక్రమం పురస్కరించుకుని కోరుకొండ మండలం పశ్చిమగోనగూడెం నుండి కోరుకొండ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మనవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఎస్ఈబి సర్కిల్ ఇన్స్పెక్టర్ బంగారురాజు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తుపదార్థాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. డ్రగ్స్, గంజాయి విక్రేతలు, సరఫరాదారుల సమాచారం సేకరించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాల వాడకంపై కోరుకొండ ఎస్ఇబి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత మత్తు ఉచ్చులో చిక్కుకుని భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు సైతం ఇంట్లో పిల్లలపై చెడుదారుల్లో వెళ్లకుండా డ్రగ్స్, గంజాయి, గుట్కాలాంటి మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా చూసుకోవాలని, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఇబిఎస్ఐ వంశి, కోరుకొండ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సత్యనారాయణ, సృజన జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గరగ ఏడుకొండలు (చిన్ని), ప్రిన్సిపాల్ గంగరాజు, జూనియర్ కళాశాల విద్యార్థులు, జస్వంత్ ఐటిఐ కాలేజ్ అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆనందరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లీగల్ సెల్ అధ్యక్షుడు జోగేష్



**అయినవిల్లి,జూన్ 26 (ఆంధ్రపత్రిక):**అమలాపురం శాసన సభ్యుడు అయితా బత్తుల ఆనందరావు పుట్టిన రోజు సందర్భంగా లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ యోగేష్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొద్దోకు నారాయణరావుతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అమలాపురంలోగల సత్య నారాయణ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. దుస్సాలువాతో ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు.ఆయన నాయకత్వంలో అమలాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు. అమలాపురం అభివృద్ధిలో ఆనందరావు తనదైన ముద్ర వేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసరావు,బి.వెంకటేష్, జి.వెంకటేష్, పి.నాగబాబు, పి.నాని, బి.దొరబాబు, బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు అవసరం



**అయినవిల్లి,జూన్ 26 (ఆంధ్రపత్రిక):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవెల్లిపాలెం గ్రామంలో ఎక్కువగా గుండెపోటులు మరియు పక్షవాతం కేసులు ఎక్కువగా వచ్చినందున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా వ్యాధిగ్రస్తుల గృహములకు వెళ్లి పరిశీలించమని చెప్పి ఉన్నందున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జిల్లా వైద్యాధికారి ఎం. దుర్గారావు దొర వీరవల్లిపాలెం గ్రామం నడిమి లంకలో వ్యాధిగ్రస్తుల ప్రతి గృహమునకు వెళ్లి స్వయంగా వారిని పరిశీలించినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వీరవల్లిపాలెం గ్రామంలో రెండు వైద్య బృందాలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయుట జరుగుతుందని, గ్రామంలో ప్రత్యేక వైద్య కేంద్రాలని ఏర్పాటు చేయడం జరుగుతుందని, సర్వేలో పక్షవాతం మరియు గుండె జబ్బులు ఉన్నవారిని గుర్తించి నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్ వారికి సమర్పించడం జరుగుతుందని ,దానిపై వారికి కావలసిన పూర్తి వైద్య సహాయం ప్రభుత్వం ద్వారా చేయుట జరుగుతుందని తెలిపినారు. ముఖ్యంగా సర్పంచ్ సలాది బుచ్చిరాజు ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రస్తుత కాలము వర్షాకాలం మరియు గోదావరి వరదలు వచ్చే సందర్భంలో ప్రతి ఒక్కరు కూడా కాచి చల్లార్చిన పరిశుభ్రమైనటువంటి మంచినీరును త్రాగాలని మరియు ఆరోగ్య సూత్రాలను ప్రజలకు వివరించి చెప్పినారు. మురికి నీరుని కలుషితమైన నీరును తాగడం వలన డయేరియా వంటి పంట వ్యాధులు వ్యాపిస్తాయి కాబట్టి శుభ్రమైన మంచినీరును త్రాగవలెనని, గ్రామంలో గల మంచి నీరు ఓవర్ హెడ్ ట్యాంక్ ను పరిశీలించినారు.ముఖ్యంగా పిల్లలకు విరోచనాలు వచ్చిన వెంటనే గ్రామంలో గల ప్రభుత్వ వైద్యాధికారిని సంప్రదించి, వెంటనే వైద్య సాయం తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి తెలిపినారు. వీరవల్లి పాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని ప్రభుత్వ మందులు కలవని కాబట్టి ప్రజలందరూ కూడా ప్రభుత్వాసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందాలని తెలిపినారు. ఆయన వెంట సర్పంచ్ సలాది బుచ్చిరాజు, ఎల్ఎల్ పి.విజిటర్ జయలక్ష్మి ,వీరవెల్లిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి పి.విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి గరిమెల రవి, కోరపు ఈశ్వర్, చిల్లే సునీల్, ఏఎన్ఎంలు, వీరవెల్లి పాలెం ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కలిసిన బొడ్డు



**కోరుకొండ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యాశాఖ ఐటి శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా నారా లోకేష్‌ను వెంకట రమణ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి, నారా లోకేష్‌కు, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బొడ్డు వెంకటరమణచౌదరి విజయవాడలోని కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మాదక ద్రవ్యాల మత్తులో పడితే జీవితాలు చిత్తు

**- యువతను మేలుకొలుపుతూ జాతీయ మత్తు మాదక ద్రవ్యాల నివారణకై పోలీసులు విద్యార్థులతో ర్యాలీ**




**వి.ఆర్.పురం.జూన్ 26 (ఆంధ్రపత్రిక):**గంజాయి మాదక ద్రవ్యాలకు నేటి యువత విద్యార్థులు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ విఆర్ పురం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ మత్తు మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ వారి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రం వి ఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే పురవీధుల్లో విఆర్ పురం ఎస్సై కే నాగరాజు ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. మత్తు మాదక ద్రవ్యాలతో యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని వివరిస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం విఆర్ పురం ఇందిరా సెంటర్ ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు మాదక ద్రవ్యాల వినియోగంపై వాటి నివారణకు వాటి వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ విఆర్ పురం ఎస్సై కే.నాగరాజు విద్యార్థులకు మత్తు మాదక ద్రవ్యాల జాతీయ దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదనీ అన్నారు ధూమపానం,మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచి ంచారు నల్లమందు, మార్ఫిన్, వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వ స్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారనీ.ఒకసారి దీనికి బానిసలైతే తమభావి బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుం చేసుకోవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు విఆర్.పురం పోలీస్ శాఖ ఏఎస్ఐ రాధాకృష్ణ పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సంక్షేమ హాస్టల్లలో సీట్లు శాతం పెంచాలి

**అనకాపల్లి. జూన్ 26 (ఆంధ్రపత్రిక):**జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల. సంక్షేమ హాస్టల్లో హాస్టల్లో సీట్లు శాతం పెంచాలని బుధవారం స్థానిక రింగ్ రోడ్ల గల. జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణను ఎస్ఎఫ్ఐ డివిజన్ సభ్యులు కలసి వినతి పత్రం అందజేశారు అలాగే ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న విద్యా విధానంపై ఎమ్మెల్యేకు వివరించారు. డివిజన్ కార్యదర్శి గొర్ల తరుణ్. ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మహిళా సంక్షేమ హాస్టల్‌లో తగినన్ని సీట్లు లేక విద్యార్థినీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దూరప్రాంతాల నుంచి అనకాపల్లి వచ్చి చదువుకోవడానికి ఎంతో ఆసక్తి చూపిస్తున్నప్పటికీ హాస్టల్ వసతి లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. అన్నారు అలాగే ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రామకృష్ణ సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి డివిజన్ ఎస్ఎఫ్ఐ సభ్యులు పాల్గొన్నారు.

## "ఆర్చరీ" ఛాంపియన్షిప్ పోటీల్లో విజేతగా "సాత్విక్ సుదేవ్"



**కె.కోటపాడు, జూన్ 26 (ఆంధ్రపత్రిక):**ఈనెల 22వ తేదీన విజయవాడ శాతవాహన కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్-వోల్గా ఆర్చరీ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన ఐదవ మినీఆర్చరీ చాంపియన్షిప్ పోటీలలో మండల ంలోని ఎ.కోడూరు మాజీ సర్పంచ్ లెక్కల మల్లేశ్వరరావు మనుమడు లెక్కల సాత్విక్ సుదేవ్ విజయం సాధించి రాష్ట్రం తరపున అండర్-10 రికర్వ్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు. త్వరలో ఎన్టీపీసీ-వోల్గా ఆర్చరీ అకాడమీ సంయుక్తంగా జాతీయస్థాయిలో నిర్వహించనున్న ఆర్చరీ చాంపియన్షిప్ పోటీలలోఆంధ్ర ప్రదేశ్ తరఫున సాత్విక్ సుదేవ్ పాల్గొంటారు. ఈ విషయాన్ని మల్లేశ్వరరావు తెలిపారు. వరుసగా రెండవ సంవత్సరంలో కూడా రాష్ట్ర ఆర్చరీ చాంపియన్షిప్‌లో తొలి స్థానంలో తమ కుమారుడు నిలబడటం తమకు ఆనందాన్ని కలిగించిందని తల్లిదండ్రులు లెక్కల హేమంత్, లీలావతి హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది "నేషనల్ ఆర్చరీ చాంపియన్షిప్"లో సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ దక్కించుకున్న సాత్విక్ సుదేవ్ ఈ దఫా గోల్డ్ మెడల్ సాధనే లక్ష్యంగా ప్రాక్టీస్ చేస్తున్నాడని కోచ్ అడపా సుధాకర్ నాయుడు అన్నారు. కాగా సుదేవ్ తల్లిదండ్రులు హేమంత్, లీలావతి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోలీసుల ర్యాలీ

**కూనవరం,జూన్ 26 (ఆంధ్రపత్రిక):**మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కూనవరం పోలీసులు జిల్లా ఎస్పీ మరియు ఓఎస్డి రంపచోడవరం వారి ఆదేశాల మేరకు గంజాయి మరియు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాలకు నేటి యువత విద్యార్థులు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ మత్తులో జీవితాలను నాశనం చేసుకొని మీ కుటుంబాలను వ్యసనం రోడ్డు న పడేస్తుందని యువత ఎంతో జాగ్రత్తగా వీటి విషయంలో ఉండాలని ఈ మత్తులో యువత అనేక నేరాలకు పాల్పడిన వార్తలు కోకొల్లలని సమాజానికి సమస్యలు కలుగచేసే ఈ మాదక ద్రవ్యాలు బహిష్కరించలని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కూనవరం ఎస్.ఐ. కే.శ్రీనివాస్ ఎఎస్ఐ సత్యనారాయణ స్టేషన్ రైటర్ రామకృష్ణ ,సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బానాదిలో ముమ్మరంగా పారిశుధ్యం పనులు

**శుభ్రపరచిన రక్షిత మంచినీటి పథకం**

**పర్యవేక్షించిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు**



**వేపాడ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):**మండలంలోని బానాది గ్రామంలో గత రెండు రోజులుగా పారిశుధ్యం పనులు ముమ్మరంగా చేపట్టారు.గ్రామంలోని పలు చోట్ల పేరుకుపోయిన చెత్తా,చెదారాన్ని తొలగింపచేసి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేందుకు చర్యలు చేపట్టారు. అలాగే రక్షిత మంచినీటి పథకం పరిసరాల్లో గల చెత్తా చెదారంతో పాటు చుట్టూ ఉన్న జంగిల్‌ను కూడా క్లియర్ చేసారు.అదే విధంగా రక్షిత మంచినీటి పథకం లోపల భాగంలో పేరుకుపోయిన నాచును కూడా తొలగింపచేసి బ్లీచింగ్ పౌడర్ ను పిచికారీ చేసారు. గ్రామ సర్పంచ్ కర్రి యశోద,పంచాయతీ కార్యదర్శి ప్రభుదాస్‌ల పర్యవేక్షణలో పారిశుధ్యం పనులు ముమ్మరంగా చేపట్టారు.

## వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు

**భారీ అన్న సమారాధన-పాల్గొన్న వేలాది మంది భక్తులు**



**వేపాడ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):**మండల కేంద్రం వేపాడలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ 9వ వార్షికోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రాపర్తి చిరంజీవి ప్రసాద్ మంత్రోచ్చరణలతో స్వామి వారికి పంచామృతాభిషేకము, నక్షత్ర హారతి,కర్పూర హారతి,పట్టు వస్త్రాలంకరణ,అష్టోత్తర శతనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మధు బృందంచే శ్రీదేవి భూదేవి సమితి కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణో త్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఎస్.కోట,ఎన్.కె.ఆర్ పురం, ఆనందపురం, వేపాడ, వల్లంపూడి, దబ్బిరాజు పేట, చామలాపల్లి,సింగరాయి,వీలుపర్తి,తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని సామి వారి కళ్యాణాన్ని తిలకించారు.అనంతరం గ్రామ పెద్దలు,భక్తులు నేతృత్వంలో నిర్వహించిన అన్న సమారాధనలో 3000 మంది భక్తులు పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## ఐఎంసి లేదు.. కానీ ఐఎంసీ కోటలో సీట్లు అమ్మకం

**ఒక్కో సీటుకు రూ.10వేలు... అనుమానం రాకుండా డీడీ తీయాలంటూ ఆదేశాలు**

**సీట్ల భర్తీలో రోస్టర్ విధానం పాటించని వైనం**

**రాజమండ్రి ప్రభుత్వ ఐటిటిలో ఇష్టారాజ్యంగా సీట్ల భర్తీ**

**వివరణ ఇచ్చేందుకు నీళ్లు నమిలిన ప్రిన్సిపాల్ కృష్ణ, పివో శివశంకర్**



**రాజమహేంద్రవరం,జూన్ 26 (ఆంధ్రపత్రిక):**సాధారణంగా ప్రభుత్వ ఐటిఐ (ప్రభుత్వ ఉపాధి, శిక్షణా సంస్థ ) లను అభివృద్ధి చేసేందుకు ఆయా ఐటిఐ పరిధిలో ఐఎంసి (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కమిటీ) అనే కమిటీని నియమిస్తారు. గతంలో కొన్ని ఐటిఐల్లో ఐఎంసిలు ఉండేవి. అయితే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల ఉన్న సమయంలో రాజమండ్రి (ధవళేశ్వరం)లో ఉన్న ప్రభుత్వ ఐటిఐలో ఐఎంసి కమిటీ ఉండేది. అయితే అప్పటి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ రమణ ఉన్న సమయంలో ఐటిఐల్లో తన హవా కొనసాగేలా ఉండేందుకు ఐఎంసి కమిటీలను రద్దుచేశారు. ఇప్పటి నుండి ఇప్పటివరకూ ధవళేశ్వరం ప్రభుత్వ ఐటిఐలో ఐఎంసి కమిటీ లేకుండా పోయింది. అయితే ప్రస్తుతం అదే ఐటిఐలో వివిధ కోర్సుల్లో సీట్ల భర్తీ చేసేందుకు విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే ఇదే సమయంలో కొన్ని సీట్లను అమ్మేందుకు ఐటిఐ ప్రిన్సిపాల్ కృష్ణన్, పివో శివశంకర్‌లు మాస్టర్ ప్లాన్ వేసినట్లు తెలుస్తుంది. దీనిలో భాగంగానే ఐఎంసి కోటలో సీట్లను విక్రయించేందుకు తెరలేపారు. ఒక్కో సీటు ఖరీదు 10వేల రూపాయలుగ నిర్ధారించారు. ఆ సొమ్మును డైరెక్టర్‌గా తీసుకుంటే అనుమానం వస్తుందని భావించిన వీరు విద్యార్థుల నుండి వసూళ్ల చేసే 10వేల రూపాయలను బ్యాంకు డిడిల రూపంలో చెల్లించాలంటూ ఆదేశిస్తున్నట్లు తెలుస్తు ంది. 10వేలు నేరుగా తీసుకుంటే ఇబ్బందులు ఎదురౌతాయని, అదే సొమ్మును డిడి రూపంలో తీసుకుంటే ప్రభుత్వానికి జమఅవుతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు భావిస్తారని ప్రిన్సిపాల్, పివోల ఎత్తుగడ, అయితే వాస్తవానికి ఐఎంసి కమిటీయే లేకుండా ఐఎంసి కోటాలో సీట్లు భర్తీ అంటూ సొమ్ములు వసూళ్ళ చేయడంపైన కూడా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఆర్‌డిడి రమణ హయాంలో ఐఎంసి పేరిట నిల్వచేసిన ఖాతాలో సొమ్మును కూడా దుర్వినియోగం చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అప్పటి నుండి ఐఎంసి నిధులుపై ఆరా లేకుండా చేసేందుకు ఐఎంసి కమిటీని కూడా వేయకుండా తాత్సారం చేశారనే ఆరోపణ కూడా ఉన్నాయి. ఇప్పటి వరకూ ఎటువంటి ఐఎంసి కమిటీలు కూడా వేయలేదంటే ఐటిఐని పర్యవేక్షించే ఉన్నతాధికారులు తనిఖీలు ఏ స్థాయిలో ఉన్నాయో స్పష్టమౌతుంది. అయితే ఇటీవల ఐఎంసి కోటా సీట్ల కేటాయింపుపై ఐటిఐ ప్రిన్సిపాల్ కృష్ణన్ వివరణ కోరగా ప్రస్తుతం ఐఎంసి కమిటీ ఉందని, తాను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కావున మిగతా విషయాలు ఏవో శివశంకర్ వివరిస్తారంటూ నీళ్లు నమిలారు.. ఐఎంసి కమిటీ ప్రస్తుతం ఉందంటూ వివరణ ఇచ్చిన శివశంకర్ కమిటీ పేర్లను వెల్లడించేందుకు నీళ్లునమిలారు.

**అసలు ఐఎంసి అంటే ఏమిటీ.?**

జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉపాధి, శిక్షణా సంస్థ (ఐ.టి.ఐ)ల అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐ.ఎం.సి (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కమిటీ)లను నియమించింది. ఈ కమిటీలో స్థానికంగా ఉన్న ఐదుగురు పారిశ్రామికవేత్తలు ఉంటారు, వీరిలో ఒకరు కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. వీరితో పాటు ఉపాధి, శిక్షణా శాఖకు చెందిన డిప్యూటీ డైరెక్టర్, ఒక సీనియర్ ట్రైనీతో పాటు ఒక ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ కమిటీకి సెక్రటరీగా వ్యవహరిస్తారు. వీరందరి సహకారంతో ఐ.టి.ఐని అభివృద్ధి చేసి విద్యార్థుకు సాంకేతిక రంగంలో నైపుణ్యతను పెంపొందిస్తారు. అయితే రాజమండ్రి రూరల్ మండలం ధవళేశ్వరంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ అభివృద్ధికై వేసిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కమిటీ మాత్రం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ ఐ.టి.ఐ అభివృద్ధిని కుంటుపడుస్తుంది. గతంలో ఇదే ఐటిఐపై విజిలెన్స్, ఎసిబి దాడులు, ఫారెస్ట్ కేసులు, డిపార్టుమెంట్ విచారణలు ఎదుర్కొంటూ ప్రభుత్వ ఐ.టి.ఐ పరువును బజారుకీడ్చింది. కోట్లాది రూపాయలు ఫిక్స్ డిపాజిట్లు ఉన్నప్పటికీ ఎటువంటి అభివృద్ధి లేకుండా కమిటీ నిరుపయోగంగా మారిపోయింది. ఇప్పటికైనా ఉపాధి మరియు శిక్షణా శాఖకు చెందిన కమీషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీలు ఈ కమిటీపై దృష్టిసారించకపోతే ఐ.టి.ఐల మనుగడే ప్రశ్నార్థంగా మారే ప్రమాదం ఏర్పడనుంది. వివరాల్లోకి వెళితే...రాజమండ్రి రూరల్ మండలం ధవళ్వేరంలో ఉపాధి, మరియు శిక్షణా సంస్థ (ఐ.టి.ఐ) అభివృద్ధికి 2008లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఐ.ఎం.సి)ని నియమించింది. ఈ కమిటీలో అప్పటి ఎ.పి.పేపరుమిల్లు వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) పి.కె.సూరి నేతృత్వంలో పేపరుమిల్లు జనరల్ మేనేజర్ వసంతరావు చైర్మన్‌గా వ్యవహరించగా స్థానికంగా ఉన్న రత్నా ప్లాస్టిక్స్ ఫాక్టరీ, స్వస్తిక్ ఇండస్ట్రీస్, రాందాస్ పేపరుమిల్లు వంటి పరిశ్రమల అధినేతలతో పాటు అప్పటి ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ ఎన్.జి. సత్యనారాయణ కార్యదర్శిగా వ్యవహరించారు. వీరితో పాటు ఉపాధి, శిక్షణా శాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఉపాధి అధికారి, ఒక సీనియర్ ట్రైనీలు సభ్యులుగా వ్యవహరించారు.అప్పట్లో రెండున్నరకోట్ల రూపాయలు నిధులను ఐ.టి.ఐ అభివృద్ధికి కేటాయించారు. అయితే ఈ నిధుల్లో కోటి రూపాయలు ఖర్చు చేసి మిగతా కోటిన్నర రూపాయలను ఐ.టి.ఐ ఖాతాలో ఫిక్స్‌డిపాజిట్ చేశారు. అయితే అప్పట్లో చైర్మన్‌గా వ్యవహరించిన వసంతరావు అనివార్య కారణాల వల్ల చైర్మన్ పదవికి రాజీనామీ చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా అప్పటి ఉపాధి, శిక్షణా సంస్థకు డిప్యూటీ డైరెక్టర్, ప్రస్తుత రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ అయిన ఆర్.వి.వెంకట రమణ ఎ.ఎం.సి కమిటీ చైర్మన్‌గా వ్యవరించారు. ఇప్పటికీ వ్యవహరిస్తూనే ఉన్నారు. అయితే రమణ చైర్మన్‌గా వ్యవహరించిన సమయంలోనే కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో అప్పట్లోనే సిబిఐ, విజిలెన్స్ దాడులు, డిపార్టుమెంట్ కేసులతో పాటు టేకు చెట్లు అనధికారికంగా నరికివేసిన ఘనటనలో ఫారెస్ట్ కేసులు వంటివి చోటుచేసుకున్నాయి.ఇప్పటికీ అవి పెండింగ్‌లోనే ఉన్నాయి. అయితే ఇప్పటికీ ఆ నిధులు దేనికి ఖర్చుచే శారనేది ప్రశ్నార్థంగానే ఉన్నాయి. వాస్తవంగా ఐ.టి.ఐ అభివృద్ధికి ఖర్చుచేయాల్సిన నిధులు దారితప్పడంతో ఐ.ఎం.సి కమిటీ సభ్యులు కూడా పట్టించుకోకుండావిడిచిపెట్టి వెళ్ళిపోయినా చైర్మన్‌గా వ్యవ హరించిన ఆర్‌డిడి రమణ మాత్రం అంతాతానై ఇష్టారాజ్యంగా వ్యవ హరించుకుంటూ వచ్చారు. అయితే గతంలోనే ఉపాధి, శిక్షణా శాఖ కమీషనర్ కొత్తగా బాధ్యతలు చేపట్టడంతో ఈ విషయాలు బయటకు వచ్చాయి. దీంతో ఐ.ఎం.సి చైర్మన్ పదవినుండి రీజనల్ డైరెక్టర్ రమణ తెలివిగా తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు తెలియవచ్చింది. కొత్తగా చైర్మన్‌గా మళ్ళీ పారిశ్రామిక వేత్తలను సమీకరించి వాళ్ళను కమిటీగా వేసి తిరిగి ఇంటర్నేషనల్ పేపరుమిల్లు వైస్‌ప్రెసిడెంట్‌ని చైర్మన్ పదవి కట్టబెట్టితాను చేసిన తప్పిదాల నుండి బయట పడాలనే ఉద్దేశ్యంతో ఆర్‌డిడి రమణ పావులు కదిపారు. అయితే అది సాధ్యం కాలేదు. దీంట్లో భాగంగానే పారిశ్రామిక వేత్తలను ఇటీవలే ఐ.టి.ఐ బృందం కలిసినట్లు తెలుస్తుంది. కొత్త చైర్మన్ వస్తే ఇప్పటి వరకు తాను చేసిన నిధులు దుర్వినియోగం మాసిపోతుందనే భావనతోనే ఆర్‌డిడి కొత్త కమిటీ నియామకానికి తెరలేపారు. ఐదేళ్ళ నుండి ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా ఐ.టి.ఐని నిర్వీర్యం చేసిన ఆర్‌డిడి రమణ ఎత్తులు ఫలిస్తాయో లేదో వేసి చూడాల్సిఉంది.





# వినతులు స్వీకరణ

## స్వయంగా వినతులు స్వీకరించిన సీఎం చంద్రబాబు

**కుప్పం,జూన్ 26 (ఆంధ్రపత్రిక):** ఏపీ సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్న ప్రజలు.. తమసమస్యలను సీఎంకు వివరించారు. వినతులను సీఎం అందరి నుంచి స్వయంగా తీసుకుని పరిశీలించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అధికారులను ఆయన ఆదేశించారు.









## ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ

# ఫలితాలు వెల్లడి

### సచివాయలంలో విడుదల చేసిన మంత్రి లోకేశ్





**అమరావతి,జూన్ 26 (ఆంధ్రపత్రిక):**ఏపీలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సప్లిమెంటరీ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ జనరల్, వొకేషనల్ విద్యార్థులు తమ హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి ఫలితాలు ఇక్కడ చూసుకోవచ్చు. ఇప్పటికే ఇంటర్ సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. తాజాగా ప్రథమ సంవత్సరం ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి మొత్తం 43 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు మొత్తం 1,46,750 మంది విద్యార్థులు హాజరుకాగా.. 63,548 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో జనరల్ విద్యార్థులు 1,33,591కిగాను 56,836 మంది, ఒకేషనల్ విద్యార్థులు 13,159కిగాను 6712 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాసినవారిలో మొత్తం 78 శాతం విద్యార్థులు తమ మార్కులను మెరుగుపరుచుకున్నారు. పరీక్షలకు మొత్తం 2,10,820 మంది విద్యార్థులు హాజరుకాగా.. 1,64,716 మంది విద్యార్థుల మార్కులు పెరిగాయి.

ఇందులో జనరల్ విద్యార్థులు 1,63, 101 మంది ఉండగా.. 1615 ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారు. సప్లిమెంటరీ ఫలితాల్లోనూ బాలికలే ఆధిపత్యం చెలాయించారు. పరీక్షలకు 66,881 మంది బాలికలు హాజరైతే 31,048 మంది (46 శాతం) ఉత్తీర్ణులయ్యారు.



# మంత్రిగా జనార్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**అమరావతి, జూన్ 26 (ఆంధ్రపత్రిక):**ఆంధ్రప్రదేశ్‌లో కొత్త సర్కార్ ఏర్పడిన తరవాత మంత్రులు వరుసగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా.. పలువురు మంత్రులు తమకు కేటాయించిన శాఖల బాధ్యతలు స్వీకరించారు. ఇక, నిన్న రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా బీసీ జనార్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో మొదట వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్న ఆయన ఆ తర్వాత మంత్రిగా బాధ్య తలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు, ఆ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2014-19లో ఆర్అండ్‌బీ శాఖకు బడ్జెట్‌లో 14 వేల 970 కోట్ల రూపా యలు కేటాయించగా రూ.12 వేల 64 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అంటే 80 శాతం నిధులు ఖర్చు చేసినట్టు చెప్పారు. కాగా, గత ప్రభుత్వం 2019-24లో ఆర్ అండ్ బీకి రూ.19 వేల 428 కోట్లు బడ్జెట్‌ల్లో కేటాయిం చింది. కేవలం రూ.9 వేల 15 కోట్లు.. అనగా 46 శాతం మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన రూ.2 వేల 261 కోట్లకు బిల్లులు చెల్లించలేదని దానివల్ల పనులు చేసినా కాంట్రాక్టర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని.. ఇప్పుడు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి డా.యువరాజ్,ఆర్ అండ్ బి ఇఎన్సిలు కె.నయీముల్లా, వేణుగోపాల్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయాలకు

# ప్రభుత్వం కీలక బాధ్యతలు




**విజయవాడ, జూన్ 26 (ఆంధ్రపత్రిక):**ఏపీలో కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ నిర్ణయాలను మార్పు చేస్తోంది. వాలంటీర్ల వ్యవస్థ పైన ఇంకా నిర్ణయం తీసుకోలేదు. పెంచిన పెన్షన్లను సచివాయల వాలంటీర్ల ద్వారా పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే సమయంలో జగన్ హాయంలో ప్రారంభించిన వార్డు, గ్రామ సచివాలయాలకు ప్రభుత్వం కొత్త బాధ్యతలు కేటాయిస్తోంది. ఈ మేరకు తుది కసరత్తు జరుగుతోంది. ఎన్నికల హామీలపై టీడీపీ కూటమి ఎన్నికల సమయంలో కీలక హామీలు ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత వాటి అమలు పైన ఆలోచన చేస్తోంది. గత ప్రభుత్వ సహాయంలో సంక్షేమ పథకల అమలు బాధ్యత లను పూర్తిగా సచివాలయాలకు అప్పగించారు. దీంతో, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలు బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాలకే అప్పగించనున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రభుత్వం నుండి అందిన ఆదేశాలతో అధికార యంత్రాంగం కూడా కసరత్తు ప్రారంభించింది. సచివాలయాలకు బాధ్యతలు ఒక్కో సచివాలయంలో ఇప్పటికే పది నుంచి 12 మంది వరకు కార్యదర్శులు పనిచేస్తున్నారు. వారికే సూపర్ సిక్స్ పథకాల బాధ్యతలను కూడా అప్పగించనున్నారు. వీటితోపాటు ఉద్యోగ నియామకాలకు సంబంధించి నిరుద్యోగులను గుర్తించే బాధ్యత కూడా సచివాలయాలకే అప్పగించాలని, లేదా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించే బాధ్యతను వారికి అప్పగించాలని యోచిస్తున్నారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేసేందుకు వీలుగా తుది కసరత్తు జరుగుతోంది.



రెండవ సారి లోక్ సభ స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా ఓం బిర్లాని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి





ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో నరేంద్ర మోదీతో ప్రత్యేక సమావేశమైన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నిధులు, ప్రత్యేక హోదా లాంటి పలు అంశాల గురించి చర్చించిన మాగుంట





## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.సృజన



బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశాన్ని ప్రారంభించిన డీజీపీ ద్వారకా తిరుమలరావు




ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com